క్యాడర్‌లో ఉత్తేజం నింపేందుకు

# 27న వైసీపీ సభ

**వచ్చే నెలలో ఎన్నికల నోటిఫికేషన్!**

**చంద్రబాబు పర్యటనలకు పోటీగా జగన్ సభలు**

**రూపకల్పన చేసిన వైసీపీ**



**విశాఖపట్నం, జనవరి 22, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ ఉత్తరాంధ్ర వైసీపీలో రాజకీయ వేడి రాజేసేందుకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి సమాయత్తమవుతున్నారు. అందుకు విశాఖ మహా నగరాన్ని వేదికగా చేసుకుంటున్నారు. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖ ఉమ్మడి జిల్లాలన్నింటికీ సమాన దూరంలో ఉండే తగరపువలస జాతీయ రహదారిని ఆనుకుని భారీ బహిరంగ సభకు ప్రణాళికలు రూపొందించారు. ఈ నెల 27న ఉత్తరాంధ్రలో రాజకీయ సభను భారీ ఎత్తున నిర్వహించి ప్రతిపక్ష పార్టీలకు ఛాలెంజ్ విసరనున్నారు. వై నాట్ 175.. నినాదంతో మరోసారి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు వైసీపీ అధినేత, సీఎం జగన్ వ్యూహాలకు పదును పెట్టి ముందుకువెళు తున్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే నాలుగు విడతల్లో ఇన్‌ఛార్జులను మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. అభ్యర్థుల ఎంపికను దాదాపుగా ఓ కొలిక్కి తీసుకొచ్చిన అధికార వైసీపీ..ఇప్పుడు ఎన్నికల ప్రచారంపై ఫోకస్ పెట్టింది. ఈ నెల 27న ఎన్నికల శంఖారావాన్ని ఉత్తరాంధ్ర నుంచి పూరించాలని పార్టీ నాయకత్వం నిర్ణయించింది. ఇందుకోసం భీమిలి, ఆనందపురం మండలాల్లో పలు లే అవుట్లను పరిశీలించారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లను పార్టీ ముఖ్యనేత, ఉత్తరాంధ్ర వైసీపీ కో మిగతా 2లో



నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

మంగళవారం 23-1-2024 పేజీలు 6

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం

# బీజేపీ డౌన్ డౌన్.. కాంగ్రెస్ జిందాబాద్!



**రాహుల్ గాంధీకి మోడీ క్షమాపణ చెప్పాలి-సామాన్యులు గుడికి వెళ్లకూడదా?**

**అస్సోంలో రాహుల్ యాత్రను అడ్డుకున్నందుకు నిరసనగా విశాఖలో షర్మిల నిరసన**



**విశాఖపట్నం, జనవరి 22, మేజర్‌న్యూస్:** అస్సాంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో న్యాయ యాత్ర అడ్డుకున్నందుకు బీజేపీ క్షమాపణ చెప్పాలని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి డిమాండ్ చేశారు. దేశంలో ప్రజల హక్కులకు భంగం వాటిల్లుతోందంటూ ప్రజాస్వామ్య బద్ధంగా రాహుల్ యాత్ర కొనసాగిస్తే బీజేపీ గూండాలు అడ్డుకుని, దాడులు చేసి, కార్యకర్తల్ని గాయపర్చినందుకు ప్రధాని మోడీ సమాధానం చెప్పాలన్నారు. రాహుల్ యాత్రను అడ్డుకున్నం దుకు నిరసనగా షర్మిల విశాఖ జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సోమవారం రాత్రి నిరసన వ్యక్తం చేశారు. మోడీకి కేవలం బీజేపీ వాళ్ళు మాత్రమే కావాలని, తనకు జై మిగతా 2లో

విద్యుత్తు ఛార్జీలపై 29 నుంచి

# ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ

**ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి**



**విశాఖపట్నం, జనవరి 22, మేజర్‌న్యూస్:** 2024-25 ఆర్థిక సంవత్సరానికి అమలు చేయనున్న విద్యుత్ చార్జీల(టారిఫ్) పై ప్రజాభిప్రాయ సేకరణ ఈనెల 29వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్సీ) వారు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని వర్చువల్ పద్ధతిలో నిర్వహించనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి ఐఏఎస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి మిగతా 2లో

# ప్రపంచంలోనే అత్యుత్తమ కమెండో పోటీలు

**విశాఖలో 14వ ఆలిండియా పోలీస్ కమాండో పోటీలు ప్రారంభం**



**విశాఖపట్నం, జనవరి 22, మేజర్ న్యూస్ :** విశాఖలో జరుగుతున్న 14వ అల్ ఇండియా పోలీస్ కమాం డో కాంపిటీషన్- 2024 పోటీలు ప్రపంచంలోనే అత్యుత్తమమైనవిగా నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవి శంకర్ అయ్యర్ అన్నారు. గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీపీ రాజీవ్ కుమార్ మీనా ఆధ్వర్యంలో 14వ అల్ ఇండియా పోలీస్ కమాండో కాంపిటీషన్ (ఏఐపీసీసీ)- 2024 పోటీలు సోమ వారం విశాఖ పట్నం కాపులు ఉప్పాడ లోని గ్రేహౌండ్స్ శిక్షణా కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్య క్రమనికి ముఖ్య అతిథిగా అడిషనల్ డి.జి.పి, కమిషనర్ ఆఫ్ పోలీస్ , అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ రవి శంకర్, ప్రత్యేక అతిథిగా ఇన్‌కంటాక్స్ ప్రిన్సిపాల్ చీఫ్ కమిషనర్ రాజీవ్ కుమార్ మిగతా 2లో

## విశాఖ జిల్లాలో 19,42,593 మంది ఓటర్లు

**9,60,101 మంది పురుష ఓటర్లు**

**9,82,380 మంది మహిళా ఓటర్లు**

**భీమిలిలో అత్యధికంగా 3,51,462 మంది**

**విశాఖ పశ్చిమలో అత్యల్పంగా 2,06,943 మంది**



**తుది జాబితాను విడుదల చేసిన జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్**

వివరాలు 2లోపలి పేజీల్లో

## 18,59,910 మంది ఓటర్లుతో జాబితా విడుదల

**అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి**

**జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్**



2 లో

# పోలమాంబా రక్షమాం!

**వైభవంగా తొలేళ్ళు సంబరం**

**నేడు 2.30 గంటలకు సిరిమాను సంబరం**



**మక్కువ, జనవరి 22, మేజర్‌న్యూస్ :** గజపతుల ఆడపడుచు, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లీగా బాసిల్లు తున్న శంబర పోలమాం బ ఉత్సవాలు వైభవంగా సోమ వారం నుండే ప్రారంబ మయ్యాయి. తొలి ప్రధాన ఘట్టమైన తొలేళ్ళ ఉత్సవం సోమ వారం నిర్వహిం చేందుకు ఉన్నతాది కారులు, గ్రామ పెద్దలు అన్ని రకాల ఏర్పాట్లును పూర్తి చేశారు. ఇందులో భాగంగా దేవాధాయ, వైద్య, పోలీస్, రెవి న్యూ, పంచాయతీ, విధ్యుత్ శాఖల సమన్వ యంతో జాతరకొచ్చి, వెళ్లే భక్తులకు ఎటువంటి అవంతారాలు కలగకుండా ఏర్పాట్లును పూర్తి చేశారు. శ్రీ పోలమాంబ గిరిజన జాతరను రాష్ట్ర జాతరగా ప్రభుత్వం గుర్తించిన నేపథ్యంలో ఉత్తరాంధ్రతోపాటు తెలంగాణ, ఒడిస్సా, మధ్యప్రదేశ్, ఛతీస్గడ్, రాష్టాలనుంచి ప్రతేడాది పెద్ద ఎత్తున భక్తులు రానుండడం విశేషం. ఈ జాతరలో అత్యంత ప్రధాన ఘట్టమైన సిరిమాను సంబరం మంగళవారం ప్రతిస్టాత్మకంగా జరిగేలా ఇప్పటికే అన్ని ఏర్పాట్లును పూర్తి చేసి యున్నారు.

**సిరిమానును పరిశీలించిన అటవీ శాఖాధికారులు**

మంగళవారం జరగనున్న సిరిమాను సంబరానికి శాఖాధికారులుకే నారాయణరావు సిబ్బంది తో కలసి సిరిమానును మిగతా 2లో

# జిల్లాలో ఓటర్ల సంఖ్య 15,41,001

**జాబితా విడుదల చేసిన జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్**



**విజయనగరం,బ్యూరో జనవరి 22,మేజర్‌న్యూస్:** జిల్లాలో ఓటర్ల సంఖ్య 15,41,001. వీరిలో పురుష ఓటర్లు 7,60,400, మహిళా ఓటర్ల సంఖ్య 7,80,518 కాగా ఇతరులు 83 మంది ఉన్నారు. పురుషలతో పోలిస్తే మహిళా ఓటర్ల సంఖ్యే అధికంగా ఉంది. గత ఏడాది అక్టోబరు 27న ప్రకటించిన ముసాయిదా జాబితాలో ఓటర్ల సంఖ్య 15,17,365 కాగా, ప్రస్తుతం ఓటర్ల సంఖ్య 23,636 పెరిగింది. జిల్లాలో తుది ఓటర్ల జాబితా వివరాలను జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సోమవారం సాయంత్రం తన ఛాంబర్‌లో విడుదల చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఓటర్ల జాబితా సీడిలను అందజేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తి అయ్యిందని, తుది జాబితాను విడుదల చేస్తున్నామని చెప్పారు. అక్టోబరులో విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాతో పోలిస్తే ప్రస్తుతం పురుష ఓటర్ల సంఖ్య 10,344, మహిళా ఓటర్ల సంఖ్య 13,311 పెరగగా, ఇతర

## మంత్రి అమర్‌నాథ్‌కు శుభాకాంక్షలు తెలిపిన మజ్జి వెంకట అప్పారావు



**అనకాపల్లి, జనవరి 22, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పుట్టినరోజు సంధర్భంగా సోమవారం బవులవాడ గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని గ్రామ పార్టీ అధ్యక్షులు మజ్జి వెంకట అప్పారావు తెలిపారు. గ్రామ సర్పంచ్ మజ్జి లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామంలోని కార్యకర్తల నడుమ కేకే మిగతా 2లో

చంద్రబాబు

# చివరి అస్త్రం షర్మిల

**-వైఎస్ ప్రతిష్టని దిగజార్చవద్దు**

**- వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ హితవు**



**నరసన్నపేట, జనవరి 22, మేజర్ న్యూస్:** చంద్రబాబు చివరి అస్త్రం షర్మిలేనని, వైఎస్ అభిమానుల ఓట్లు చీలితే తనకు కొంతైనా కలిసొస్తుందని బాబు భావిస్తున్నారన్నారని, రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదనే వాస్తవాన్ని షర్మిల గుర్తించాలని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ హితవు పలికారు. పీసీసీ అధ్యక్ష బాధ్యతల స్వీకరణ సందర్భంగా షర్మిల చేసిన వ్యా ఖ్యలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా షర్మిలపై సంచలన ఆరోపణలు చేశారు. చంద్రబాబును ఎలా సీఎం చేయాలన్నదే షర్మిల లక్ష్యంగా కనిపిస్తోందన్నారు. అందుకే ఆయన వర్గం మీడియా షర్మిలను భుజాల కెత్తుకుందన్నారు.కాంగ్రెస్ గురించి షర్మిలకు ఏం తెలుసనీ, వైఎస్ మరణాంతరం ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ ఇబ్బంది పెట్టలేదా? ఏపీని అడ్డగోలుగా విభజించింది కాంగ్రెస్ మిగతా 2లో

12 వ వార్డులో

# గ్రీన్ బెల్ట్ ఆక్రమణ

**- చెట్లు నరికి వేసిన కబ్జాదారులు**

**- చోద్యం చూస్తున్న జీవీఎంసీ అధికారులు**



**ఆరిలోవ, జనవరి 22, మేజర్‌న్యూస్:**జీవీఎంసీ, 12వ వార్డులో ఆక్రమణలకు నిలయంగా మారింది. జీవీఎంసీ అధికారుల అండదండలతో చిన్న స్థలం దొరికిన ఆక్రమించడానికి పాల్పడుతున్నారు. విశాఖను సుందరవానంగా చేయాలనే తలంపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ది పాకులాడుతుంటే దీనికి అనుగుణంగా జీవీఎంసీ అధికారులు , టౌన్ ప్లానింగ్ అధికారులు , స్థానికంగా ఉన్న సచివాలయం సిబ్బంది పట్టించుకోకపోవడం పై అనుమానాలు మిగతా 2లో

# ఇంటింటికి ఇంటర్నెట్



**శ్రీకాకుళం జనవరి 22 మేజర్‌న్యూస్:** ఇంటింటికి ఇంటర్నెట్ అనే బృహత్తురా ప్రభుత్వం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్‌సంస్థ మేనేజర్ ఎల్ గౌతమ్ కుమార్ కేబుల్ ఆపరేటర్లకు సూచించారు. సోమవారం శ్రీకాకుళం జిల్లా సంస్థ కార్యాలయం జరిగిన సమావేశం లో ఆపరేటర్లకి వివరించారు.నిత్య జీవితంలో ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ అవసరమయ్యే ఈ రోజుల్లో అందరికి అందుబాటులో ఇంటర్నెట్ సదుపాయం అందించాలనే సంకల్పం తోఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అతి తక్కువ ధరలకు ఇంటర్నెట్ సౌకర్యం మరియు ట్రిపుల్ ప్లే సేవలని అందుబాటులో నికి తీసుకు వచ్చిందరాబోయే రోజుల్లో ప్రతి ఒక్క ఛానల్ లేదా మూవీస్ మొదలగునవి అన్ని కూడా అప్స్ రూపంలో రాబోతున్నందున ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ అవసరం ఎంతైనా ఉంది.ప్రైవేట్ నెట్వర్క్ ద్వారా సర్వీస్ లను తీసుకుంటే లక్షల్లో ఖర్చుయ్యే ఈ రోజుల్లో ప్రభుత్వం వారు మీ గ్రామాలలో ఉన్న పంచాయతీ ఆఫీస్ వరకు ఉచితంగా సర్వీస్ అందిస్తూ ఉచిత %శ్రీశ్రీ% లను ప్రతి గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు ఏర్పాటు చేయడం జరిగింది.మొదట గా కేబుల్ ఆపరేటర్ ల ద్వారా సర్వీస్ లను అందించాలని ప్రతి కేబుల్ ఆపరేటర్ కు వివరించడం జరుగుతుంది కానీ ఒకవేళ ఆయా గ్రామాల్లో ఆపరేటర్ లు స్పందించని పక్షంలో క్రొత్త వారికీ అవకాశం కల్పించడం జరుగుతుందిప్రతి ఆపరేటర్ గమనించగలరు. గ్రామ సచివాలయం ల % ల ద్వారా మిగతా 2లో



# పోలమాంబా రక్షమాం!

(మొదటి పేజీ తరువాయి)

క్షుణ్ణంగా పరి శీలించిన అనంతరం వఁడ్రంగులు పనులను ప్రారంభిస్తారు. ఇందులో భాగంగా ఆర్‌బి ఎఈ డీ కమలాకరరావు వున్నారు. మంగళవారం సిరిమాను ప్రారంబానికి ముందు అటవీ పరిధి అధికారి కే రామారావు పరిశీలించనున్నట్లు వారు తెలిపేరు. లిసిరిమాను సంబరానికి సిరిమానును సిద్ధం చేస్తున్న వంఁడ్రంగులులి,,,, మంగళవారం 2.30 గంటలకు ప్రారంభం కానున్న సిరిమాను సంబరానికి వంఁడ్రంగులు సోమవారం సిద్ధం చేసి, పోలమాంబ అమ్మవారి గద్దె వద్ద ఉంచుతారు. ఇక వేకువ జామునుండే భక్తులు ఆనవాయితీగా సిరిమానుకు ప్రత్యేక పూజలు చేయడం విశేషం. అక్కడ నుండి మంగళవారం మధ్యాహ్నం ఉరేగింపుగా బయలుదేరి మొట్టమొదట గిరడ వారి ఇంట పూజలందుకొని, అక్కడనుండి గ్రామ కరణం, మునసబు గారి ఇండ్ల వద్ద కూడా పూజలందుకొని, ఉరేగింపుగా గ్రామ పురవీధుల్లో తిరువీధి కార్యక్రమంలో నడిమివీధి, పనుకువీధి, గొల్లవీధి, కొత్తవీధి నుంచి గాంధీనగర్ మీదుగా సిరిమాను యాత్ర స్థల వద్దకు చేరుకుంటుంది. ఈ సిరిమానుకు అనుసంధానంగా అమ్మవారి ఘటాలు, పాలజంగిడి కూడా ఉరేగనున్నాయి. రోప్ పార్టీ ఆధ్వర్యంలో సిరిమాను, ఘటాలు, పాలజంగిడి సుమారుగా 4 గంటలపాటు గ్రామ పురవీధుల్లో తిరగనున్నాయి. ఆ సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బలగాలు ప్రత్యేక పహారా నిర్వహిస్తారు. ముఖ్యంగా విద్యుత్ తీగలు తగలకుండా ఆ శాఖ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపడతారు. లిజాతరలో బందో బస్తు ఏర్పాట్లుపై యస్పి విక్రాంత్ పాటిల్ ఆరాలి,,,, నేడు ప్రధాన ఘట్టమైన సిరిమాను సంబరానికి ముందు ఉన్నతాధికారులు సోమవారం జరగనున్న తొలేళ్ళులో జాతర ఏర్పాట్లును పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తుంటారు. ఇందులో భాగంగా మన్యం జిల్లా యస్పి విక్రాంత్ పాటిల్ శంబర గ్రామాన్ని సందర్శించారు. ముందుగా జెడ్పిహేచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బందోబస్తులో పాల్గొన్నారు. అనంతరం ట్రాఫిక్, పార్కింగ్, జాతరలో సిబ్బంది అనుసరించవలసిన అంశాలుపై ఆరా తీసి, పలు సూచనలు సలహాలు అందజేశారు. వీరితోపాటు ఏయస్పి దిలీప్ కిరణ్, డీయస్పిలు సునీల్ షరోన్, చక్రవర్తి, శిరీషా, సీఐ ధనుంజయరావు, యస్సై పి నరసింహమూర్తి సిబ్బంది పాల్గొన్నారు. లిఘనంగా తొలేళ్ళు ఉత్సవంలి,,,, ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, గిరిజనుల కల్పవల్లీ శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. జాతరలో తొలి ఘట్టమైన తొలేళ్ళ ఉత్సవం సోమవారం అర్ధరాత్రి ఆలయ అధికారులు, గ్రామస్తులు, భక్తులు భక్తి శ్రద్దల నడుమ నిర్వహించారు. రైతులు, మహిళలు, యువత ఉపవాసలతో అమ్మవారిని కోలిచి ప్రత్యేక పూజలు చేసారు. యువకులు పెళ్ళి కుమారుల్లా ముస్తాబై నాగలికి పూజలు చేసి తొలి విత్తనాలు అమ్మవారికి సమర్పించారు. తొలి పంటను అమ్మవారికి ప్రత్యేకంగా కేటాయించి, ఆయా విత్తనాలను తొలేళ్ళులో భక్తులకు పంపకం చేస్తారు. ఆయా విత్తనాలను భక్తులు తీసుకొని వెళ్ళి వారి ఇళ్లల్లోనున్న దాన్య రాసుల్లో కలుపుకుంటే భోగభాగ్యాలు, సిరిసంపదలు, చేకూరతాయని ప్రతీతి. అందుకే ఈ తొలేళ్ళు ఉత్సవంకు ప్రాధాన్యత సంతరించుకుంది. మంగళవారం సిరిమాను సంబరం, బుధవారం అంపకోత్సవంతో జాతర తొలిదశ పూర్తి కానుంది.

## బీజేపీ డౌన్ డౌన్..కాంగ్రెస్ జిందాబాద్!

(మొదటి పేజీ తరువాయి)

అన్న వాళ్లే మిగలాలనే సంకల్పం పెట్టుకున్నారని, ఈ దేశంలో మరెవరూ మిగలకూడదన్నది ఆయన ఆలోచనగా కనిపిస్తోందని షర్మిల ధ్వజమెత్తారు. అస్సాంలో ఉన్నది బీజేపీ ముఖ్యమంత్రేనని, అందుకే రాహుల్ యాత్రను అడ్డుకున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పట్లో 4వేల కి.మీకి పైగా రాహుల్ పాదయాత్ర చేస్తే దాడులు చేశారని, ఇప్పుడూ ఆయనకు ప్రమాదం తలపెట్టేలా వ్యవహరించారని మండిపడ్డారు. గుంపులుగా వచ్చి దాడి చేయదాన్ని ఆమె ఈ సందర్భంగా ఖండిరచారు.

**సామాన్యులు గుడికి వెళ్లకూడదా?**

అయోధ్యలో మోడీ పూజలు చేస్తే అస్సాంలో రాహుల్ గుడికి వెళ్లకుండా బీజేపీ అడ్డుకోవడం దారుణమని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులూ గుడికి వెళ్లకుండా చేశారన్నారు. ఇంత నీచమైన పాలన మరెక్కడా లేదన్నారు. ఇది ప్రజాస్వామ్యం కాదని, అందుకే గాంధీ విగ్రహం వద్దే నిరసనకు దిగామని షర్మిల స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని, ప్రతిపక్షాలు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసుకునేలా ప్రభుత్వాలు వ్యవహరించాలని డిమాండ్ చేశారు. తొలుత ఆమె గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఆదివారం జరిగిన సంఘటనపై అస్సాం ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని, ప్రధాని మోడీ సమాధానం ఇవ్వాలన్నారు. జైజై కాంగ్రెస్, మోడీ డౌన్ డౌన్, రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలంటూ ప్లకార్డులతో నినాదాలు చేశారు. షర్మిల వెంట కాంగ్రెస్ ఏపీ ఇంచార్జి మాణిక్యం టాగోర్, కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్ర రావు, ఏపీ మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షులు రఘువీరా రెడ్డి, గిడుగు రుద్రరాజు, ఉత్తరాంధ్రా కాంగ్రెస్ ప్రతినిధి వాస్, ఏపీసీసీ ఉపాధ్యక్షులు వేగి వెంకటేష్, విశాఖ అధ్యక్షులు గొంప గివింద రాజు, సోడదాసు సుధాకర్ తదితరులున్నారు

# 27న వైసీపీ సభ

(మొదటి పేజీ తరువాయి)

ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ తలశిల రఘురాం తదితరులు పరిశీలించారు.

ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి లక్షల మందితో తొలి సభ ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. 34 నియోజకవర్గాలకు చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు ఈ సభకు వస్తారని రూపకల్పన చేశారు. అదే రోజు పార్టీ కార్యకర్తలతో జగన్ ప్రత్యేకంగా సమావేశం కానుండడంతో పార్టీ కేడర్‌లో జోష్ నింపే బాధ్యతను తీసుకుంటున్నారు.అలాగే పార్టీ టికెట్లు లభ్యంకాని అసంతృప్తులను బుజ్జగించేందుకు కూడా ఇదే వేదికను ఉపయోగించుకోనున్నారు. అందుకు అధినేత జగన్ ప్రత్యేక సమావేశాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే నెలలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండటంతో.. ఇప్పటికే ప్రధాన పార్టీలు ఎన్నికల్లో విజయం కోసం వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి. చంద్రబాబు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రచార సభల్లో పాల్గొంటున్నారు. దీంతో సీఎం జగన్ కూడా త్వరలోనే పూర్తిస్థాయి ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అందులో భాగంగానే ముందుగా ఉత్తరాంధ్ర నుంచి ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారు.

## ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు జరిగే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో సభ్యులు ఠాకూర్ రాంసింగ్, పి.వి.ఆర్.రెడ్డి పాల్గొంటారని తెలిపారు. విద్యుత్ సంస్థలు ఏపీఈఆర్సీకి సమర్పించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదిక(ఎఆర్ఆర్), మరియు బహుళ వార్షిక కాల వ్యవధి 2024 నుంచి 2029 నియంత్రణ కాలానికి సంబంధించి నెట్వర్క్ ఆదాయ అవసరాల నివేదికలపై జనవరి 29, 30, 31, ఫిబ్రవరి 1 వ తేదీల్లో విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో రోజు ఉదయం 10.30 గంటల నుంచి ఒంటిగంట వరకు మరియు రెండు గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జరుగుతాయన్నారు. ఇందులో ఏపీట్రాన్స్కో, ఏపీజెన్కో సమర్పించిన నెట్వర్క్ ఆదాయ అవసరాల నివేదికపైన కూడా అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఈఆర్సీ అధికారులతో పాటు ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖ, ఏపీట్రాన్స్కో, ఏపీజెన్కో, ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ఏపీఈఆర్సీ ప్రతి రోజు ఏపీట్రాన్స్కో, ఏపీజెన్కో మరియు మూడు విద్యుత్ పంపిణీ సంస్థల టారిఫ్ ఫైలింగ్ కు సంబంధించిన అభిప్రాయాలను విశాఖ నుంచే స్వీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిప్రాయాలు చెప్పదలుచుకున్నవారు రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల్లోని సమీప విద్యుత్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయం(ఎస్ఈ ఆఫీస్) లేదా డివిజన్ కార్యాలయం(ఈఈ ఆఫీస్) ద్వారా పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ అభిప్రాయాలను తెలియచేసేందుకు ముందుగానే పేర్లు నమోదు చేసుకున్నవారి అభిప్రాయాలు తెలిపిన తరువాత, ముందుగా పేర్లు నమోదు చేసుకోనివారు కూడా విద్యుత్ నియంత్రణ మండలి వారి అనుమతితో అభిప్రాయాలు తెలియచేయవచ్చన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించేందుకు వీలుగా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ తెలిపారు

# చంద్రబాబు చివరి అస్త్రం షర్మిల

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ కాదా? అని ప్రశ్నించారు. అడ్డగోలుగా విభజన చేసినందుకు కాంగ్రెస్ ఏపీలో అంపశయ్యపై ఉందన్నారు. గతంలో ఏపీలో నోటా కంటే కాంగ్రెస్ పార్టీకి తక్కువ ఓట్లు వచ్చాయనీ గుర్తు చేశారు. తెలంగాణ నుంచి ఏపీకి హఠాత్తుగా షర్మిల ఎందుకు షిఫ్ట్ అయ్యారో చెప్పాలన్నారు. ఒకప్పుడు జగనన్న వదిలిన బాణాన్ని అంటూ బిల్డప్ ఇచ్చి... ఇప్పుడు అదే నోటితో జగన్ రెడ్డి అని సంబోధించడం ఎలాంటి నైతికత? అని ప్రశ్నించారు. మహా నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరకాల ప్రత్యర్థి చంద్రబాబునాయుడుతో చేతులు కలిపిన షర్మిల వైఎస్ ప్రతిష్టని దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని.. దీనికి ప్రజలే గుణపాఠం చెబుతారని, రాష్ట్రంలో మళ్ళీ గెలుస్తున్నది వైసీపీ అని, మళ్ళీ సీఎం అవుతున్నది వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని అన్నారు. చంద్రబాబు ఇలాంటి షర్మిలలను ఎందర్ని తెచ్చినా అతనికి ఇవే చివరి ఎన్నికలని ధర్మాన కృష్ణదాస్ స్పష్టం చేశారు.

## ప్రపంచంలోనే అత్యుత్తమ కమెండో పోటీలు

(మొదటి పేజీ తరువాయి)

సింగ్, పోలీస్ రిక్రూట్మెంట్ చైర్మన్ అతుల్ సింగ్, విశాఖపట్నం రేంజ్ ఐ.జి హరికృష్ణ, గ్రేహౌండ్స్ ఆపరేషన్స్ డీఐజీ కొయ్య ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవి శంకర్ ఈ పోటీలను ప్రాంభించి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు, తన పోలీసు కెరియర్‌ను గ్రేహౌండ్స్ విభాగంలో అసాల్ట్ కమాండర్ గా ప్రారంభించానని, ఈ క్రీడల్లో రాష్ట్ర స్థాయి జట్లతో పాటు పారామిలటరీ దళాలు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు గ్రేహౌండ్స్ విభాగం ఆతిథ్యం ఇస్తుందన్నారు. ఇది ప్రపంచంలో అత్యుత్తమయిన కమెండో పోటీలని, అన్ని జట్లు తమ విభాగాలలోని ఉత్తమ కమెండోలను ఈ పోటీలకు ఎంపిక చేశారన్నారు. గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీపీ రాజీవ్ కుమార్ మీనా మాట్లాడుతూ.. 14వ అల్ ఇండియా పోలీస్ కమాండో కాంపిటీషన్ (ఏఐపీసీసీ)- 2024 పోటీలను ఆంధ్ర రాష్ట్రం విభజన తర్వాత తొలిసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున గ్రేహౌండ్స్ విభాగం అతిథ్యం ఇస్తుందని తెలిపారు. 30వ తేదిన జరిగే ముగింపు వేడుకలకు వేడుకకు ఏపీ డీజీపీ కసిరెడ్డి వెంకట రాజేంద్రనాథ్ రెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు. 13వ ఆలిండియా పోలీస్ కమాండో కాంపిటీషన్స్ పోటీలు మనేసర్ లో జరిగాయని దానికి ఎన్ఎస్‌జి అతిథ్యం ఇవ్వగా కోవిడ్ కారణంగా 11, 12వ ఏఐపీసీసీ రద్దు చేయబడ్డాయని తెలిపారు. ఈ పోటిలకు జాతీయ స్థాయి లో 23 జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నాయని , అందులో 16 రాష్ట్ర స్థాయిలో ఆంధ్రప్రదేశ్, గుజరాత్ , హర్యానా , తమిళనాడు , కర్ణాటక , తెలంగాణా , కేరళ , మహారాష్ట్ర , రాజస్థాన్, ఒరిస్సా , ఉత్తరాఖండ్, జార్కండ్, పంజాబ్, జమ్మూ కాశ్మీర్, మధ్యప్రదేశ్, బీహార్ జట్లు కాగా 7 కేంద్ర పోలీసు సంస్థల ఆర్పిఎఫ్, బిఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్, సిఐఎస్ఎఫ్, ఐటిబిటి , ఎస్ఎస్బి, అస్సాం రైఫిల్స్ జట్లు పాల్గొంటున్నాయి. సుమారు 750-800 సభ్యులు ఈ పోటిలలో పాల్గొంటారని, రక్షణ, సౌకర్యం, భద్రత, పరిశుభ్రత దష్ట్యా ఉన్నత స్థాయి జాగ్రత్తలు తీసుకోబడ్డాయన్నారు. ఈ పోటిలలో అన్ని జట్లు 5 దిశలలో నేవిగేషన్ , స్కిల్ టెస్ట్ , ప్లానింగ్ అండ్ ప్రెజెంటేషన్, ఫిజికల్, ఫైరింగ్‌లలో పాల్గొంటాయని అల్ ఇండియా స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డుకు చెందిన 50 మంది సభ్యుల బృందం విజేతలను నిర్ణయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురు ఐపీఎస్ లతో పాటుగా, పోలీసు ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో ఓటర్ల సంఖ్య 15,41,001

(మొదటి పేజీ తరువాయి)

ఓటర్ల సంఖ్య 19 తగ్గిందని, మొత్తంమీద ఓటర్ల సంఖ్య 23,636 పెరిగిందని వివరించారు. ముఖ్యంగా జిల్లాలో యువ ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. తుది జాబితా ప్రకటించిన తరువాత జాబితాలో తొలగింపులు ఉండబోవని, చేర్పులు మాత్రం నామినేషన్ల గడువుకు ముందు 10 రోజులు వరకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటుహక్కు వినియోగంపై విస్తృత అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. దీనిలో భాగంగా ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. నిబంధనల ప్రకారం వృద్దులకు ఇంటినుంచే ఓటు వేసుకొనే అవకాశం ఉందని, దానికోసం ముందుగానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని జెసి తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఎస్.డి.అనిత, ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ శ్రీకాంత్, రాజకీయ పార్టీల ప్రతినిధులు రొంగలి పోతన్న, సిహెచ్ కుటుంబరావు, కె.సోములు, ఆర్.జె.రెడ్డి, యు.రాజేష్‌వర్మ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి అమర్‌నాథ్‌కు శుభాకాంక్షలు తెలిపిన మజ్జి వెంకట అప్పారావు

(మొదటి పేజీ తరువాయి)

కట్టింగ్ చేసామని అనంతరం చిన్నారులకు స్వీట్లు, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశామన్నారు. అలాగే అనకాపల్లి బైపాస్ లో మంత్రి అమర్నాథ్ ను కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు డీ కుమార్, బి ప్రసాద్, ఎన్ రమణ, ఏ. వెంకట్రావు, యూ శ్రీను, ఎం కన్నారావు, కే ఎల్ నాయుడు, ఎం ఈరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 12 వ వార్డులో గ్రీన్ బెల్ట్ ఆక్రమణ

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తమవుతున్నాయి. 12వ వార్డు నేతాజీ నగర్, లలితా దేవి ఆలయం ఎదురుగా ఉన్న గ్రీన్ బెల్ట్ ను కొందరు వ్యక్తులు రాత్రికి రాత్రే చెట్లు నరికి వేశారు . సోమవారం సగం నరికిన చెట్ల మొదలను ఎవరికీ కనిపించకుండా లేబర్ తో పనిచేయిస్తున్నారు . ఆ వ్యక్తులను వివరణ అడగగా ఈ స్థలాన్ని ఎవరు చదును చేయమన్నారు అంటే సమాధానం లేదు. జీవీఎంసీ కమిషనర్ గ్రీను బెల్టును పచ్చని చెట్లతో శుభ్రంగా ఉంచాలని ఎప్పుడు కప్పుడు పరిశీలించుకుని వెళ్తుంటే కొందరు చెట్లు నరికి స్థలాలను కబ్జాకు గురి చేస్తున్నారు. ఈ స్థలంలో షెడ్డు నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. ఎదురుగా హెల్త్ సిటీ ప్రాంతం కావడంతో అక్కడ ప్రజలు ఫార్మసి కాలుష్యానికి గురై ఇబ్బందులకు పడుతుంటే ఇక్కడ ఉన్న చెట్లను నరికి మరింత ఇబ్బందులు కు గురి చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్థలం చుట్టూ గట్టి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి మొక్కలు నాటించాలని , చెట్లు నరికించిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరారు.

## ఇంటింటికి ఇంటర్నెట్

(మొదటి పేజీ తరువాయి)

ఇంటర్నెట్ సర్వీస్ లు అందించడానికి సంస్థ నందు ఇంటర్నెట్ బాక్స్ లు జిల్లా కార్యాలయం ల నందు అందుబాటులో ఉంచడం జరిగింది.ప్రభుత్వం వారు అందిస్తున్న ఇంటర్నెట్ సర్వీస్ లు వినియోగదారులకు తక్కువ ధరకు అందించి మీరు ఎక్కువ లాభాలను పొందవచ్చు.గ్రామ సచివాలయం లలో ఏర్పాటు చేసిన %శ్రీ% ల ద్వారా ట్రిపుల్ ప్లే సర్వీస్ లు కూడా అందించబడును.మరికొన్ని రోజుల్లో సంస్థ నుండి దాదాపు 10 లక్షల ట్రిపుల్ ప్లే బాక్స్ లు కూడా అందుబాటులోనికి రానున్నాయి.అందువలన ఇప్పుడు ఎవరైతే ముందుగా సర్వీస్ లు స్టార్ట్ చేసి వ్యాపారం చేసుకోగలరో వారికి ముందు అవకాశం కల్పించబడునని తెలియజేశారు.

# విశాఖ జిల్లాలో 19,42,593 మంది ఓటర్లు

విశాఖపట్నం, జనవరి 22 : తుది జాబితా విడుదల నాటికి జిల్లాలో 19,42,593 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వెల్లడించారు. ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియ జనవరి 12వ తేదీన ముగిసిందని తెలిపారు. తుది ఓటరు జాబితా ప్రచురణ ప్రతిని సోమవారం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో విడుదల చేశారు.ప్రత్యేక సవరణ ప్రక్రియ అనంతరం తుది ఓటర్ల జాబితా విడుదల (2024 జనవరి 22) నాటికి జిల్లాలో 1,941 పోలింగ్ కేంద్రాల పరిధిలో 9,60,101 మంది పురుషులు, 9,82,380 మంది మహిళలు, 112 మంది థర్డ్ జెండర్ వెరసి 19 లక్షల 42 వేల 593 మంది ఉన్నట్లు జిల్లా ఇంఛార్జి కలెక్టర్ వివరించారు. కాగా భీమిలి నియోజకవర్గంలో అత్యధికంగా 3,51,462 మంది ఓటర్లు (పురుషులు 1,72,488 మంది, మహిళలు 1,78,957 మంది, థర్డ్ జెండర్ 17 మంది) ఉండగా, విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో అత్యల్పంగా 2,06,943 మంది ఓటర్లు (పురుషులు 1,02,089 మంది, మహిళలు 1,04,844 మంది, థర్డ్ జెండర్ 10 మంది) ఉన్నట్లు పేర్కొన్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో 1,35,516 మంది పురుషులు, 1,40,990 మంది మహిళలు, 17 మంది థర్డ్ జెండర్ ఓటర్లు వెరసి 2,76,523 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. విశాఖ దక్షిణ నియోజక వర్గంలో 1,03,334 మంది పురుషులు, 1,06,764 మంది మహిళలు, 33 మంది థర్డ్ జెండర్ వెరసి 2,10,131 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. విశాఖ ఉత్తర నియోజక వర్గంలో 1,35,664 మంది పురుషులు, 1,39,078 మంది మహిళలు, 18 మంది థర్డ్ జెండర్ వెరసి 2,74,760 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు గాజువాక నియోజక వర్గంలో 1,62,434 మంది పురుషులు, 1,61,225 మంది మహిళలు, 12 మంది థర్డ్ జెండర్ వెరసి 3,23,671 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు.

అలాగే పెందుర్తి నియోజక వర్గంలో 1,48,576 మంది పురుషులు, 1,50,522 మంది మహిళలు, 5 మంది థర్డ్ జెండర్ వెరసి 2,99,103 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు.2023 అక్టోబర్ 27న విడులైన ముసాయిదా ప్రచురణ నాటికి జిల్లాలో 19,15,682 మంది ఓటర్లు ఉండగా, అందులో 9,51,011 మంది పురుషులు, 9,64,538 మంది మహిళలు,133 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నట్లు జిల్లా ఇంఛార్జి కలెక్టర్ వివరించారు. ముసాయిదా జాబితా తదుపరి కొత్తగా 1,64,048 మంది వ్యక్తులను ఓటర్ల జాబితాలో నమోదు చేయగా, 1,37,137 మంది మరణించిన, డబల్ ఎంట్రీ, వలసపోయిన వారిగా గుర్తించి జాబితా నుంచి తొలగించినట్లు స్పష్టం చేశారు. ముసాయిదా జాబితా తదుపరి తుది జాబితా నాటికి 26,911 మంది ఓటర్లు పెరిగినట్లు చెప్పారు. ఇందులో 9090 మంది పురుషులు, 17,842 మంది మహిళలు, 21 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే తుది జాబితా ప్రచురణ నాటికి జిల్లాలో 3,636 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, ఇందులో 3,501 మంది పురుషులు, 135 మంది మహిళా ఓటర్లు ఉన్నారని వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేసేందుకు శాయశక్తులా కృషి చేశామన్నారు. మృతి చెందిన ఓటర్లను తొలగించడం, శాశ్వతంగా వలసలు వెళ్లిన వారిని గుర్తించడం, యువతను ఓటరుగా నమోదు చేయడం, జంక్ ఓటర్లను సరి చేయడం, పది కంటే ఎక్కువ ఓట్లు ఉన్న ఇళ్లను విచారణ చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు చెప్పారు. బూత్ స్థాయి అధికారి నుంచి శతశాతం దృష్టి సారించారన్నారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదులు, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# 18,59,910 మంది ఓటర్లుతో జాబితా విడుదల

శ్రీకాకుళం, జనవరి 22 మేజర్ న్యూస్ : అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి, 18,59,910 మంది ఓటర్లుతో జాబితా విడుదలచేసిన జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా (ఎస్ ఎస్ ఆర్ 2024)లో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఎస్ఎస్ఆర్ 2024 విడుదల సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సోమవారం ఉదయం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రాఫ్ట్ పబ్లికేషన్ నుంచి ఇప్పటివరకు ఎన్నికల కమిషన్ కి జిల్లా నుంచి పెద్దగా ఫిర్యాదులు వెళ్లలేదని, ఆయా పార్టీల సహకారంతో తుది జాబితాను ప్రచురించ గలిగామని అందుకు ధన్యవాదాలు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యేంతవరకు ఎలాంటి సమస్యలనైనా నేరుగా తన దృష్టికి తీసుకు రావచ్చని స్పష్టం చేశారు. జాబితాలో పేరు లేని, తప్పులు ఉన్నా, ఇంకా మరి సమస్య ఉన్నా దరఖాస్తులు చేసుకోవాలని సప్లమెంటరీ జాబితాలో వారిని చేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల ప్రతినిధులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ముఖ్యంగా 80 ఏళ్లు దాటిన ఓటు వేసేందుకు కష్టంగా ఉండే పరిస్థితుల్లో ఉపయోగపడే 12డి దరఖాస్తుల గురించి ఆయన వివరించారు. 25న జరిగే ఓటర్ల దినోత్సవం లో పాల్గొనాలని కలెక్టర్ వారిని కోరారు.

రాజకీయ పార్టీల హర్షంలి:

ఎస్ ఎస్ ఆర్ 2024 రూపకల్పనలో జిల్లా యంత్రాంగం ఎంతో సమర్థవంతంగా పని చేసిందని, ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ చూపిన చొరవ మర్చిపోలేనిదని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్ సమావేశ మందిరంలో వారంతా గడిచిన ఏడాది కాలంలో తమ అనుభవాలను వివరిస్తూ, తమ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించిన కలెక్టర్ లాఠకర్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. సమావేశంలో రౌతు శంకర్రావు (వైయస్సార్సీపి), సురేష్ బాబు సింగ్ (బిజెపి) పిఎంజె బాబు (టిడిపి), దేసెళ్ళ మల్లిబాబు (కాంగ్రెస్), బి.నారాయణ రావు (బి.ఎస్.పి), లాసా గోవిందు, సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాష్ రావు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# 12 వ వార్డులో ప్రభుత్వ స్థలం కబ్జా

**- కబ్జాలో రేకుల షెడ్ - స్కీం ఇల్లు ను కమర్షియల్ గా**

**- పట్టించుకోని జీవీఎంసీ, టౌన్ ప్లానింగ్ , సచివాలయం సిబ్బంది**



ఆరిలోవ, జనవరి 22, మేజర్ న్యూస్ :జీవీఎంసీ 12వ వార్డు చిన గదిలి సాయిబాబా ఆలయం నుంచి ఆరిలోవ వైపు వెళ్లే సూర్య తేజ నగర్ వద్ద బ్రిడ్జి వద్ద రె పథకం స్కీం ఇల్లులు అనుకుని ఉన్న సుమారు 50 గజాల పైబడి లక్షల్లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని అధికార పార్టీ నేత బలంతో ఓ వ్యక్తి ఆక్రమించి షెడ్డు నిర్మించాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి సచివాలయం కార్యదర్శులకు జీతాలు ఇచ్చి పోషిస్తుంటే వీరు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు . సచివాలయం సిబ్బంది తన విధులు కరెక్టుగా నిర్వహిస్తే ఇటువంటివి జరగకుండా ఉంటాయని స్థానికులు వాపోయారు. ఈ వ్యక్తి తన రే - పథకం స్కీం ఇళ్లను కమర్షియల్ గా చేసి కొత్తగా వేసిన రోడ్డు వైపు షట్టర్ వేసి షాపు నిర్మించాడు. మిగతా వ్యక్తులు ఇదేవిధంగా చేపడితే ఆ రోడ్డు ట్రాఫిక్ సమస్యలకు గురవుతుంది. జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి ఆ షెడ్డును, కమర్షియల్ గా మార్చిన షాపును మూసి వేయించి అతనిపై కఠిన చర్యలు చేపట్టాలని పలువురు కోరారు.

# శంబర జాతరకు సర్వం సిద్ధం..

## ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు పై అప్రమత్తం..

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్..

మక్కువ జనవరి 22 మేజర్ న్యూస్.. ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం గిరిజన దేవత సంబరపాలమాంబ జాతర సందర్భంగా ప్రతి ఏడాది మాదిరి ట్రాఫిక్ నియంత్రణ బందోబస్తు చర్యలు పక్కా ప్రణాళికతో చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ స్పష్టం చేశారు. జాతర సందర్భంగా మంగళవారం సంబర పరిసర ప్రాంతాలు గ్రామంలో చేపట్టాల్సిన ట్రాఫిక్ నిబంధనలు బందోబస్తు జాతర నిరాటంకంగా కొనసాగేందుకు తీసుకోవలసిన చర్యలపై పోలీసు అధికారులు సిబ్బంది అలాగే వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా ట్రాఫిక్ నియంత్రణ ప్రతి నియంత్రణ భక్తులకు దర్శన సమయం లో ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రశాంత దర్శనానికి తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు.అనంతరం తన దృష్టికి వచ్చిన వివిధ అంశాలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యం జిల్లాతో పాటు సమీప ఒడిస్సా తో పాటు పొరుగు జిల్లాల నుండి వేలాదిగా భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి వస్తారని ఆయా భక్తుల ప్రశాంత దర్శనానికి సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బందోబస్తు నిమిత్తం ఎస్పీ నుండి కానిస్టేబుల్ వరకు వివిధ స్థాయిలలో అధికారులు సిబ్బందిని దాదాపు 600 మందిని ఉపయోగిస్తున్నట్లు వారంతా వివిధ శాఖల అధికారులు సిబ్బందితో సమన్వపరచుకొని ప్రశాంతంగా అమ్మవారి దర్శనం అందరికీ కలిగేలా చూడాలని ఎక్కడా ఎటువంటి తోపులాటలు జన సమర్థ ఇబ్బందులు జరగకుండా పర్యవేక్షించాలని కోరారు. ముఖ్యంగా వాహనాల పార్కింగ్ దారి మళ్లింపులు ట్రాఫిక్ సర్దుబాట్లపై అప్రమత్తంగా ఉండాలని ఎక్కడా ట్రాఫిక్ జామ్ అయి భక్తులకు ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా సరిచూసుకోవాలని సూచిం చారు. విధి నిర్వహణలో సిబ్బంది అధికారులు నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. సినిమాను వెంబడి అనధికార వ్యక్తులు తిరగకుండా రోప్ పార్టీ అప్రమత్తంగా ఉండి సినిమాలు కార్యక్రమం ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా 22,23,24 తేదీలలో అధికారులు సిబ్బంది ఎల్లవేళలా భక్తులకు అందుబాటులో ఉండి దర్శన కాలంలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తిన సత్వర పరిష్కారానికి సహకారం అందించాలని అన్నారు. ఎస్పీతోపాటు ఎడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్, ఏఎస్పీ సునీల్ షారోన్, పాలకొండ డిఎస్పి కృష్ణారావు దిశా డి.ఎస్.పి హర్షిత, ఏఆర్సీఐలు ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పాలేరులో పోటీ చేస్తానన్న షర్మిల

# ఏపీలో ఎవరికి "పాలేరు"తనం చేయడానికి వచ్చారో చెప్పాలి

## వైఎస్ఆర్ సిపి క్లస్టర్ ఇంచార్జ్ సనపల రవీంద్ర భరత్



విశాఖపట్నం: దక్షిణ నియోజకవర్గం పాత నగరంలో ఏర్పాటు చేసినటువంటి పత్రికా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, వైఎస్ఆర్ సిపి జేసిఎస్ క్లస్టర్ ఇంచార్జ్ సనపల రవీంద్ర భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల పై ఘాటు విమర్శలు చేశారు ఆదివారం నాడు పార్టీ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన సమయంలో వైఎస్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పైన ప్రభుత్వం పైన ఆవిడ చేసిన విమర్శలనలకు దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి అభిమానులుగా తామెంతో బాధపడుతున్నామని ఆమె విమర్శనలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఖండిస్తున్నామన్నారు ఆవిడను నిలకడ లేని రాజకీయాలకు క్యారాఫ్ అడ్రస్ గా అభివర్ణించారు, నేను "ఆడ"పిల్ల ను అంటూ తెలంగాణలో అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తామని తాను పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని వెల్లడించిన ఆమె భయంతో అక్కడ పోటీ చేయకపోగా హఠాత్తుగా నోటాతో పోటీపడుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీలో చేరి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడం కోసం పార్టీలో చరుతున్నట్టు ఆమె చెప్పిన మాటలు హాస్యస్పదంగా ఉన్నాయని అన్నారు ఎవరి డైరెక్షన్లో, ఎవరికి మేలు చేయడానికి మీరు ఈ నిర్ణయం తీసుకున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని నేటి నుండి వైయస్ షర్మిల గా కాకుండా మోరుసుపల్లి షర్మిలాగా భావిస్తున్నట్టు చెప్పారు, అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు గా భావించి ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తూ ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని ఎవరు విమర్శలు చేసినా మాకు ఒక్కటేనని తాము ఇదే రకంగా తిప్పికొడతామని అన్నారు.

# రామనామ స్మరణతో మార్మోగిన రామాలయాలు



నక్కపల్లి:మండలం లో సోమవారం అయోధ్యలో లో బాల రామ ఆలయ ప్రతిస్ట సందర్భగా మండలం లోని అన్ని రామాలయాలు ప్రత్యేక పూజలు భజనలతో రామ నామ స్మరణతో మార్మోగి పోయాయి హరే రామ హరే కృష్ణ అంటూ భజనలు చేస్తూ భక్తులు రామనామ ధ్యానం లో మునిగి తేలారు హింధువుల ఆరాధ్య దైవం శ్రీరాముని ఆలయ నిర్మాణం తో 500 ఎల్ల హిందువుల కల నెరవేరడం తో ప్రతి పల్లె పట్టణం పరవశించి పోయాయి ఈ సందర్బంగా ప్రతి ఇంటిని మహిళలు శుద్ధి చేసుకుని ఇంటి వాకిళ్ళలో రంగురంగుల ముగ్గులు వేసి ఇంటిలో దీపాలు వెలిగించి ప్రత్యేక పండగలా జరుపుకున్నారు. నక్కపల్లి లో అలాగే సాయంత్రం సీతారాముల ఉత్సవ విగ్రహాలను అంగరంగ వైభవంగా మేళ తాళాలతో రామనామ సంకీర్తనలతో మహిళలు పిల్లలు పెద్దలు పాల్గొని ఊరేగింపు నిర్వహించారు ఎన్నడూ లేని విదంగా ఎవత్తు భారతావనిలో హిందువులు ఈ కార్యక్రమము లో పాల్గొని తరించారు

## బుచ్చయ్యపేట మండల ఓటర్ల సంఖ్య గతం కన్న ఎక్కువ



బుచ్చయ్యపేట, జనవరి 22, మేజర్ న్యూస్: తుది ఓటర్ల జాబితా ప్రకారం బుచ్చయ్యపేట మండలంలో 63 పోలింగ్ బూత్ లకు గానూ 51178 మంది ఓటర్లు ఉన్నారని తహసిల్దార్ అరుణ్ చంద్ర తెలిపారు.సోమవారం ఆయన మండల ఓటర్ల జాబితాను వెల్లడించారు.వీరిలో పురుషులు 24929 మంది, మహిళలు 26249 మంది ఉన్నారన్నారు. పురుషుల కంటే 1320 మంది మహిళలు ఎక్కువగా ఉన్నారన్నారు.గత అక్టోబర్లో ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం 50740 మంది ఓటర్లు ఉండేవారన్నారు.438 ఓట్లు పెరిగాయన్నారు.

## అంగన్వాడీల తొలగింపు అన్యాయం

**- జనసేన నేత గురాన అయ్యలు**



**విజయనగరం టౌన్ జనవరి 22,మేజర్ న్యూస్:**వైకాపా ప్రభుత్వం అంగన్వాడీలను విధుల నుండి తొలగింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టడం అన్యాయమని జనసేన నేత గురాన అయ్యలు మండిపడ్డారు. సోమవారం విజయనగరంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ అంగన్వాడీల తొలగింపు ఉత్తర్వులను ఖండించారు.అంగన్వాడీలను ఉద్యోగాల నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం.. సీఎం జగన్ నియంతృత్వ పోకడలకు అద్దంపడుతోందని విమర్శించారు.అంగన్వాడీలను ఉద్యోగాల నుంచి తొలగించే అధికారం జగన్ కు ఎవరిచ్చారని నిలదీశారు.42 రోజుల నుంచి సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల పట్ల ప్రభుత్వ వైఖరి అప్రజాస్వామికంగా ఉందని ఆయన మండిపడ్డారు.జనసేన పార్టీ తరుపునఅంగన్‌వాడీలకు అండగా ఉంటామమన్నారు. అంగన్వాడీల కన్నీటిలో వైసీపీ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని అన్నారు.

## సీఎం జగన్ బహిరంగ సభను విజయవంతం చేయండి

**- ఈ నెల 27న భీమిలిలో భారీ బహిరంగ సభ**

**- ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరీ, జెడ్పీటీసీ కర్రి సత్యం పిలుపు**




**దేవరాపల్లి, జనవరి 22 మేజర్‌న్యూస్ :**విశాఖపట్నం జిల్లా భీమిలిలో ఈ నెల 27న జరిగే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ శ్రేణులకు స్థానిక ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరీ, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాష్కరరావు, మండల అధ్యక్షుడు బూరె బాబురావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రం దేవరాపల్లిలో సోమవారం వారు స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైఎస్సార్సీపీ గెలుపే లక్ష్యంగా కేడర్కు సిఎం జగన్ దిశా నిర్దేశంచేస్తారన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధిని ప్రజల్లోకి మరింత తీసుకెళ్లడమే ధ్యేయంగా వివరిస్తారన్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని పంచాయితీల నుండి వైఎస్సార్సీపీ నాయుకులు, కార్యకర్తలు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, కార్పోరేషన్ల డైరక్టర్లు, పిఏసిఎస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్లు, మాజీఎంపీటీసీలు తదితర వైఎస్సార్సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చింతల బుల్లిలక్ష్మి, ఉగ్రూకుల గంగాభవానీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరాముని శోభా యాత్ర



**అనకాపల్లి, జనవరి 22, మేజర్ న్యూస్:** అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ట ను పురస్కరించుకొని సోమవారం అనకాపల్లి మండలం తుమ్మపాల పుర ప్రజలు ఆధ్వర్యంలో జరిగిన శోభా యాత్ర, అనకాపల్లి పట్టణం కోట్నివీధి రామాలయంలో జరిగిన సీతారాముని కళ్యాణ మహోత్సవంలో అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు, టీడీపి నాయకులు పీలా గోవింద సత్యనారాయణ, దాడి రత్నాకర్ పాల్గొన్నారు. అనంతరం అనకాపల్లి పట్టణంలో అన్ని ప్రాంతాలు ప్రజలు కలిసి ఏర్పాటు చేసిన శ్రీరాముని శోభా యాత్రలో పాల్గొని రెండు కిలోమీటర్లు మేర ప్రజలతో పాటు నడిచారు. ఈ కార్యక్రమాలలో జనసేన, టీడీపి నాయకులు పాల్గొన్నారు.

## రామాలయాల్లో ప్రత్యేక పూజలు

**అభిషేకాలు నిర్వహించిన భక్తులు**



**గరుగుబిల్లి,జనవరి22,మేజర్ న్యూస్:**అయోధ్యలో బాల రాముడు ప్రాణప్రతిష్ట మహెూ త్సవం సందర్భంగా సోమవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని రామాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రామాలయాల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొని అభిషేకములు తదితర పూజా కార్యక్రమంలో నిర్వహించారు. మండల పరిధిలోని గరుగు బిల్లి,పెద్దూరు,రావివలస, బురదవెంకటాపురం,కొత్తపల్లి, గిజబ,ఖడ్గవలస తదితర గ్రామాల్లోని రామాలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. పూజాకార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు.

# జిల్లా ఎస్పీ "స్పందన" కు 26 ఫిర్యాదులు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం- జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

**అనకాపల్లి, జనవరి 22, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు."స్పందన" ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన పోలీసు స్పందన కార్యక్రమానికి 26 ఫిర్యాదు వచ్చాయని, ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదు దారులు తమ సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, ఎస్పీ సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని,




బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు అదనపు ఎస్పీ పి.సత్యనారాయణ రావు, ఎస్సై కె.సావిత్రి పాల్గొన్నారు.

## వినతులు సకాలంలో పరిష్కరించాలి జగనన్నకు చెబుదాంకు 311 వినతులు

**జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనిత**



**విజయనగరం బ్యూరో,జనవరి 22,మేజర్‌న్యూస్:** జగనన్నకు చెబుదాంలో ప్రజల నుంచి వివిధ ప్రభుత్వ శాఖలకు వచ్చే వినతులను సకాలంలో ప్రజలు సంతృప్తి చెందే రీతిలో పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనిత జిల్లా అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుంచి వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వరరావు, సుదర్శనదొర, సుమబాల తదితరులతో కలసి వినతులు స్వీకరించి వాటిని సంబంధిత శాఖలకు పరిష్కారంకోసం సిఫారసు చేశారు.

జెకెసికి 311 వినతులు

కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమానికి పలు సమస్యలపై 311 వినతులు అందాయి. రెవిన్యూ సమస్యలపై 255, మునిసిపల్ శాఖకు సంబంధించి 14, గ్రామవార్డు సచివాలయ శాఖకు, జిల్లాపంచాయతీ విభాగానికి, డి.ఆర్.డి.ఏ.కు 10 వంతున, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్ పంపిణీ సంస్థ, హౌసింగ్‌కు 4 వంతున వినతులు వచ్చాయి

## ఘనంగా అయితంపూడిలో సీతారాములు విగ్రహాలు ఊరేగింపు

**బుచ్చయ్యపేట, జనవరి 22, మేజర్‌న్యూస్:** అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట సందర్భంగా బుచ్చయ్యపేట మండలంలో పలు గ్రామాలలో సీతారాములు పంచలోహ విగ్రహాలు ఆయా గ్రామాలలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. అనంతరం ఆయా రామాలయం వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వచించారు. అందులో భాగంగా అయితంపూడి లో గ్రామంలో ఘనంగా సీతారాములు పంచలోహ విగ్రహాలను భజన బృందం మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ ఊరేగించారు. అనంతరం భజన బృందం వారు ఏర్పాటు చేసిన ప్రసాదం స్వీకరించారు. అలాగే గ్రామంలో ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది రాములవారి తీర్థం నిర్వచించారు. ఈ తీర్థంలో సాయంత్రం సేవా బృందం వారు మహిళలకు ముగ్గులు పోటీలు ఏర్పాటు చేసి ప్రైజ్ లు అందజేశారు. అదేవిధంగా తాడు పెద్ది బృందం వారు సింహాద్రి అప్పన్న



గ్రామంలో ఊరేగించారు. ఈ యొక్క కార్యక్రమం గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భజన బృందం వారు సహాయ సహకారాలతో అతి వైభవంగా జరిగినది.

# 25న సెల్ టవర్ ప్రారంభం



**ఐటిడి ఏపిఓవి. అభిషేక్**

**డుంబ్రిగుడ,జనవరి 22, మేజర్‌న్యూస్:**ఈనెల 25 న ఎయిర్టెల్ సెల్ టవర్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్ పేర్కొన్నారు. సోమవారం ఆయన లైగండ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు సిగ్నల్ సదుపాయాలు పెరుగుతున్నాయని చెప్పారు. జిల్లాలో 300 సెల్ టవర్లను ప్రారంభిస్తారన్నారు.సెల్ టవర్ నిర్మాణం వలన మారుమూల గ్రామాల ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువవుతాయని స్పష్టం చేశారు. సెల్ టవర్ ప్రారంభోత్సవం పై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ వేణుగోపాల్., ఏఈ అభిషేక్, ఎంపీడీవో ఉషారాణి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీల పరిష్కారం వేగవంతం

**జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి-స్పందనకు 213 అర్జీలు**

**అనకాపల్లి, జనవరి 22, మేజర్‌న్యూస్:** స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను మరింత వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తిరస్కరించిన దరఖాస్తులకు తిరస్కరణకు గల కారణాలను తెలియజేయాలన్నారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 213 అర్జీలు వచ్చాయి.

**గణతంత్ర, ఓటర్ల దినోత్సవాలను విజయవంతం చేయాలి**

26 వ తేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవం, 25 వ తేదీన జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 26వ తేదీన అనకాపల్లి ఎన్టీఆర్ మైదానంలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఎటువంటి లోటు లేకుండా విజయవంతం చేయాలన్నారు. వివిధ శాఖలకు అప్పగించిన పనిని పూర్తిచేయాలని, జిల్లా అధికారులందరూ సమన్వయంతో కార్యక్రమాన్ని సజావుగా సాగేలా తగు చర్యలు



చేపట్టాలని ఆదేశించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అందరికీ తెలిసేలా వివిధ శాఖల శకటాలను ప్రదర్శించాలన్నారు. అదే విధంగా 25వ తేదీన జరిగే ఓటర్ల దినోత్సవం నాడు ప్రభుత్వ కార్యాలయాల్లో 'ఓటరు ప్రతిజ్ఞ' నిర్వహించాలన్నారు.

## మండల వైకాపా కార్యాలయంలో ఘనంగా గుడివాడ అమర్‌నాథ్ జన్మదిన వేడుకలు



**పాయకరావుపేట జనవరి 22 మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ జన్మదిన వేడుకలు పాయకరావుపేట వై జంక్షన్ వద్ద ఉన్న మండల వైకాపా కార్యాలయంలో మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు మరియు జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పండితులు వేదమంత్రాలు చదివి మంత్రి అమర్నాథ్ ను ఆశీర్వదించారు.అనంతరం ఆయన చేత కేక్ కట్ చేయించి పూలదండలు, బొకేలు,శాలువ తో ఘనంగా సత్కరించారు.మండల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని గుడివాడ అమర్నాథ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం దగ్గుపల్లి సాయిబాబా ఆధ్వర్యంలో పాయకరావుపేట పీహెచ్సీ లో రోగులకు పండ్లు,పాలు,రొట్టెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్,జడ్పిటిసి లంక సూర్యనారాయణ,ఉప సర్పంచ్ జగతా శ్రీను,ఇసరపు తాతారావు,దేవవరపు రాజేష్ ఖన్నా,వంగలపూడి రామారావు,పన్నీరు పాపారావు,గెడ్డమూరి శ్రీనివాసరావు,కొంతం నరేష్,పల్లెల వెంకట్,కొప్పిశెట్టి రామ్మోహన్,జొన్నకూటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ గిరిజన మోర్చా

**మేధావుల రాష్ట్ర కన్వీనర్ కురుస పార్వతమ్మ**

**పాడేరు జనవరి 22, మేజర్‌న్యూస్ :** అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పాడేరు లోని సుండ్రు పుట్టు లోగల ప్రముఖ రామాలయం వద్ద ఉదయం నుంచీ మధ్యాహ్నం వరకు గ్రామస్థులతో కలిసి బీజేపీ గిరిజన మోర్చా మేధావుల రాష్ట్ర కన్వీనర్ కురుస పార్వతమ్మ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని శ్రీ సీతారాముల వారిని ప్రార్ధించానని అన్నారు,చిన్న టెంట్ లో ఉన్న రాముల వారికీ 500 ఏళ్ళ తరువాత భవ్య మైన రామ మందిరం నిర్మిత మైందని అన్నారు, రామాలయం నిర్మాణం కోసం పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన వారిని నిత్యం స్మరించు కోవాలనీ , ప్రతి ఇంటి నుంచీ 5 రూపాయల నుంచీ మొదలు కోని వారికి తోచినంత ఇచ్చి అయోధ్య లో రామాలయం నిర్మాణానికి కృషి చేసిన ప్రజలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,అనంతరం



సుండ్రు పుట్టు నుంచీ అంబేద్కర్ సెంటర్ మీదుగా సినిమా హాల్ సెంటర్ వరకు నిర్వహించిన శోభయాత్ర లో ఆమె పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మఠం శాంత కుమారి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, బీజేపీ మహిళా నేత పాంగి శ్రీ లక్ష్మి గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## మంత్రి అమర్ నాయకత్వంలోనే మండలం అభివృద్ధి

**- ఎంపిపి గొర్లి సూరిబాబు**



**అనకాపల్లి, జనవరి 22, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ నాయకత్వంలోనే అనకాపల్లి మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అన్నారు. మంత్రి అమర్నాథ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మిందిలోని మంత్రి ఇంటివద్ద కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి అమర్నాథ్ నాయకత్వంలోనే అనకాపల్లి మండలంలోని 32 పంచాయతీల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు, నాడు - నేడు పథకంలో భాగంగా అభివృద్ధి చెందిన పాఠశాలలు ఇలా అన్ని రంగాల్లో మండలం అభివృద్ధి చెందిందని దీనికి కారణమైన గుడివాడ అమర్నాథ్ కు ప్రతేక ధన్యవాదాలు మండల ప్రజానీకం తరపున తెలియజేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో అమర్నాథ్ ఇంకా మంచి ఉన్నతమైన పదవులు అధిరోహించాలని, అయ్యు ఆరోగ్యాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# హ్యాపీ బర్త్డే అమర్ ఆన్నా

**అమర్‌నాథ్‌కు శుభాకాంక్షలు తెలిపిన నారాపిన్ని ప్రసాద్**



**అనకాపల్లి, జనవరి 22, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కు అక్కిరెడ్డిపాలెం గ్రామ వైఎస్సార్సీపీ అధ్యక్షులు నారపిన్ని ప్రసాద్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మింది గ్రామంలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని మంత్రి అమర్నాథ్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈయన వెంట వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు అంజలీనా రాజశేఖర్, అక్కిరెడ్డి సత్తిబాబు, నారాపిన్ని శ్రీనివాస్, అక్కిరెడ్డి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్లో ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ సేవలు

**- జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి**



**అనకాపల్లి, జనవరి 22, మేజర్ న్యూస్:** ఇకనుంచి ఎంప్లాయ్మెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్, అదనపు అర్హతల నమోదు మొదలైన సేవలన్నీ ఆన్లైన్ ద్వారానే జరుగుతాయని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. సోమవారం ఆయన స్పందన కార్యక్రమంలో దీనికి సంబంధించిన గోడపత్రిక (పోస్టర్) ను ఆవిష్కరించారు. ఎంప్లాయ్మెంట్ కార్యాలయానికి వెళ్లే అవసరం లేకుండా వెబ్సైట్లో employment.ap.gov.in ద్వారా సులభరీతిన లభిస్తాయన్నారు. పైన పేర్కొన్న సేవలు, అన్ని జిల్లాల ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలు / మోడల్ కెరీర్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు మొబైల్ ద్వారా కూడా పొందవచ్చన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసినట్లయితే వెంటనే వివరాలు తాత్కాలిక రిజిస్ట్రేషన్ నెంబర్ ఎస్ఎమ్ఎస్ ద్వారా పంపించడం జరుగుతుందన్నారు. సంబంధిత జిల్లా అధికారి అభ్యర్ధనను ఆమోదించిన పిదప వారికి ఎస్ఎంఎస్ ద్వారా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ నెంబరు తెలియ చేస్తారని చెప్పారు. అభ్యర్థి తన ఎంప్లాయిమెంట్ కార్డు లాగిన్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, డి ఆర్ ఓ బి. దయానిధి, డి ఆర్ డి ఎ పి.డి. శచీదేవి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కే. శాంతి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా సమావేశం జయప్రదం చేయండి



**పాయకరావుపేట జనవరి 22 మేజర్ న్యూస్:**ఈ నెల 24వ తేదీ సాయంత్రం అనకాపల్లిలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా పిసిసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పిసిసి అధ్యక్షురాలు వై.యస్ షర్మిల హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశం వేదికగా రాబోయే ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలు చర్చించనున్నట్లు తెలిపారు.అలాగే పార్టీలో చేరేవారు షర్మిల సమక్షంలో చేరవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి నారాయణ చక్రవర్తి,పార్టీ మండల అధ్యక్షుడు మోర్త సింహాచలం, నక్కపల్లి మండల అధ్యక్షుడు ప్రగడ చక్ర రావు, పట్టణ అధ్యక్షుడు పోలవరపు అప్పలరాజు,గారా సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల సెక్యూరిటీ సిబ్బందికి జీతాలు లేవు



**దేవరాపల్లి, జనవరి 22 మేజర్‌న్యూస్ :** తెనుగుపూడి గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి ఐదు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సెక్యూరిటీ సిబ్బంది తమ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సెక్యూరిటీ సూపర్వైజర్ వరదపురెడ్డి తాతంనాయుడు, సెక్యూరిటీ గార్డు కె . అమ్మ తల్లి నాయుడు, సోమిరెడ్డి పోతురాజు, ఆర్ కొండబాబు, వి రమేష్, ఎం. కన్నబాబు కలిసి స్థానిక గురుకుల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సిహెచ్ రవీంద్రనాథ్ కు వినతి పత్రం అందజేశారు. 2019 మార్చిలో సేవా సుప్రీం ఏజెన్సీ వారిచే అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం తెనుగుపూడి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జాయిన్ అయ్యారు. గత ఐదు సంవత్సరాల నుండి సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నారు. మాకు గత ఐదు నెలలు గా ఆగస్టు సెప్టెంబర్ అక్టోబరు నవంబర్, డిసెంబర్ ఈ ఐదు నెలల నుండి జీతాలు ఇవ్వలేదు. నాకు సంక్రాంతి పండగ జీతాలు లేకపోవడంతో కుటుంబ సభ్యులతో చాలా ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భార్య పిల్లలు పోషణ కొరకు, తల్లిదండ్రులు అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ అవసరమైన మందులు కొనుక్కోలేక నాన్న అవస్థలు పడుతున్నాం. మాకు పిఎఫ్, ఈఎస్ఐ కూడా సరిగ్గా కట్టడం లేదు. డిఎం కి ఫోన్ చేసి తెలియజేస్తే మాకు ఇంకా బిల్లు రాలేదని అంటున్నారు. ప్రతి ఏడాది లో ఐదు నెలలు ఇదే పరిస్థితి కొనసాగుతుందని వారు అంటున్నారు. జీతభత్యాలు వేసిన తర్వాత మేము మరల విధుల్లోకి వస్తామని, మాకు వెంటనే జీతాలు వచ్చేటట్లుగా మిమ్మల్ని కోరుకుంటున్నామని ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్ వినతిపత్రం ద్వారా తెలియజేశారు.

# వైసిపి పాలనలో బిసిలకు అన్యాయం

**రేగిడి, జనవరి 22, మేజర్‌న్యూస్:** వైసిపి పాలనలో బిసి లకు అన్యాయం జరిగిందని విజయనగరం పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు గురాన నారాయణరావు అన్నారు. సోమవారం ఉంగరాడ మెట్ట సమీపంలో అమరావతి తోటలో జయహెూ బిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి అన్ని రంగాల్లో బిసిలకు ప్రాధాన్యత కల్పించారన్నారు. అదే విధంగా చంద్రబాబు నాయుడు పాలన లో కూడా బిసి లకు అన్ని రంగాలలో ప్రాధాన్యతనిస్తూ కీలక పదవులతో తో పాటు మధ్యతరగతి కుటుంబాలకు కార్పోరేషన్ లను పెట్టి వాటిద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు. వైసిపి వచ్చిన తర్వాత బిసిలకు అన్ని రంగాల్లో కూడా అణగదొక్కి కనీసం కార్పోరేషన్ లో ద్వారా నైనా పైసా కూడా రుణాలు మంజూరు చేయలేదని అన్నారు. అనంతరం మండల టిడిపి అధ్యక్షులు కిమిడి అశోక్ కుమార్ పలువురు బిసి నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కిమిడి అశోక్ కుమార్, మాజీ డిసిసిబి ఉపాధ్యక్షులు దూబ ధర్మారావు, రాష్ట్ర తూర్పు కాపు సంఘం డైరక్టర్ కర్నన మహేశ్వర రావు, నాయకులు పాలూరి రామినాయుడు, శాసపు గోవింద నాయుడు, గిరడ సింహాచలం, కెంబూరు కోటినాయుడు, చల్ల భుజంగరావు, వావిలపల్లి క్రాంతి కుమార్, సన్నిబాబు, బాలి రామినాయుడు, ధనుంజయ్, అచ్చుతరావు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# నైతిక విలువలు నేర్పేది సాంఘిక శాస్త్రమే

### - రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డి.దేవానంద రెడ్డి
### - రాష్ట్ర స్థాయి సదస్సుకి శ్రీకాకుళం వేదిక కావడం

శ్రీకాకుళం/ నరసన్నపేట, జనవరి 22, మేజర్‌న్యూస్: నైతిక విలువలు నేర్పేది సాంఘిక శాస్త్రమేనని, అన్ని శాస్త్రాలలో సాంఘిక శాస్త్రం సమున్నతమని, స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్, ఉమ్మడి శ్రీకాకుళం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ జనరల్ డి. దేవానంద రెడ్డి అన్నారు. జిల్లా అధ్యక్షులు వై.వి.రమణ సోమవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమం శ్రీకాకుళంలో జరగటం గర్వంగా ఉందన్నారు. దేవానంద్ మాట్లాడుతూ విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించి, ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేది సాంఘిక శాస్త్ర అధ్యయనమేనని, ఉపాధ్యాయులు డిజిటల్ పాఠ్య ప్రణాళికలు ఉపయోగించుకోవచ్చని, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రానికే తలమానికంగా తొలి సారి శ్రీకాకుళం లో రాష్ట్ర స్థాయి సదస్సు కి శ్రీకాకుళం వేదిక కావడం అభినందనీయమన్నారు. ఉప జిల్లా విద్యా శాఖాధికారి ణులు ఆర్. విజయ కుమారి, జి.పగడాలమ్మ మాట్లాడుతూ నవసమాజ నిర్మాత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడని, తన బోధన ద్వారా విద్యార్థులలో సమాజిక స్పృహ పెంపొందించాలని కోరారు. ఉపాధ్యాయ శిక్షణా కళాశాల, వమ్మరవిల్లి ప్రధానోపాధ్యాయులు తిరుమల చైతన్య మాట్లాడుతూ ఆధునిక బోధనా పద్ధతులు, సాంకేతిక బోధనలో జోడించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఫోరమ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.ఎస్.వి.కృష్ణారెడ్డి, కె.సురేష్ లు మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ చేస్తున్న కృషిని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరణ ఇవ్వగా, ఫోరమ్ చేస్తున్న కార్యక్రమాలను, జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు వివరించారు. కార్యక్రమంలో భాగంగా నూతన భారత పార్లమెంట్ భవన నమూనా, విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంఘిక శాస్త్ర ప్రాజెక్టులు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఫోరమ్ తయారు చేసిన టీచింగ్ డైరీతో పాటు పాఠశాల రాజ్యాంగం అనే పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఈ.బి. సెక్రటరీ జి.రాజేంద్రప్రసాద్, రాష్ట్ర నాయకులు శేఖర్, జి.మురళి మోహన్, ఎస్.రాంబాబు, మోహన్, కరిమి రాజేశ్వర రావు, ఆర్థిక కార్యదర్శి మక్కా శ్రీనివాసరావు, నాయకులు టి.కేశవరావు, కె.రామకృష్ణ, ఎల్.గుణశేఖర్, జి. అప్పల నాయుడు, ఎస్.రమణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఏ. రాములమ్మ, భువనేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సత్వరం పరిష్కారం చూపాలి

### జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు

**శ్రీకాకుళం, జనవరి 22, మేజర్‌న్యూస్:** ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక స్పందనలో వచ్చిన అర్జీలను అలసత్వం లేకుండా, సత్వరం పరిష్కారం చూపాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు అన్నారు. డిఆర్ఓ అర్జీదారుల సమస్యలను సావదానంగా వింటూ, వివిధ సమస్యల పై వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న స్పందన వినతుల స్వీకరణ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఉప కలెక్టర్ జయదేవి అర్జీలు స్వీకరించారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి 175 అర్జీలు వచ్చాయి. ఈ స్పందన కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, మెప్మా పి డి కిరణ్, ఉద్యాన శాఖ ఎడి ఆర్ వి ప్రసాదరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి.మీనాక్షి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె చెన్న కేశవ రావు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# శ్రీరాముని గొప్పతనం, భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలి

### - అడిషనల్ ఎస్పీ ( క్రైమ్) టి.పి. విటలేశ్వర రావు
### - శ్రీరామ నామస్మరణలతో మార్మోగిన నాగావళి నదీతీరం
### - లైన్స్ క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో శ్రీరామునకి ప్రత్యేక పూజలు

**శ్రీకాకుళం, జనవరి 22, మేజర్‌న్యూస్:** సమస్త పాపాలను హరించి, సకల పుణ్య ఫలాలను అందించే శక్తి ఒక్క రామ నామానికి ఉందని, శ్రీరాముని గొప్పతనం, భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని, అయోధ్యలో రామావతారణం సందర్భంగా శ్రీ ఉమారుద్ర కోటేశ్వర స్వామి ఆలయ ఘాటు వద్ద జరిగిన శ్రీరామ క్రతువు లో భాగముగా ప్రత్యేక పూజలో పాల్గొన్న శ్రీకాకుళం అడిషనల్ ఎస్పీ (క్రైమ్) టి.పి. విటలేశ్వర రావు అన్నారు. అనంతరం మాట్లాడుతూ హిందువుల చిరకాల స్వప్నమైన అయోధ్య రామాలయ ప్రాణ ప్రతిష్ట ఈరోజు జరుగుతుండడం భారతదేశ ప్రజలందరికీ ఆనందదాయకమని ప్రత్యేకంగా చెప్పాలంటే నా ఆనందానికి అవధులు లేవన్నారు. ప్రతి ఒక్కరూ రామనామ స్మరణ చేస్తూ, తమ జీవితంలో వడిదుడుకులను అధిగమించి, ఆ సీతారాముల కరుణాకటాక్షాలతో సంతోషంగా ఉండాలన్నారు. అనంతరం లైన్స్ క్లబ్ సెంట్రల్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్, చైర్మన్ నటుకుల మోహన్ లు మాట్లాడుతూ ధర్మానికై శ్రీ రాముని జన్మమని, రాముడి అనుగ్రహం కోసం పూర్వం రామకోటి రాసేవారని అలా రాసినవి, ఆయా దేవాలయాల్లో రామకోటి స్తంభాలలో నిక్షిప్తం చేసేవారని, ప్రస్తుత కాలంలో రామకోటి రాసే వారి సంఖ్య తగ్గిందన్నారు. రామకోటి రాసేవారికి తప్పకుండా మోక్షమార్గం కలుగుతుందని, ఈరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగే కార్యక్రమాలలో మేము కూడా భాగమైనందుకు చాలా ఆనందంగా ఉందని, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మనోయోగ సాధకులు భాస్కర పట్ల శ్రీరామశర్మ మాట్లాడుతూ, శ్రీ అనంత భారతి ఆర్ష విజ్ఞాన వాటిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగడం, అందుకు పూర్తి బాధ్యతగా వహించి అన్ని కార్యక్రమాలను, సమతుల్యంగా చూసుకుంటూ, ఈ కార్యక్రమాన్ని ఇంతటి విజయం చేయడంలో కీలకపాత్ర వహించిన శ్రీకాకుళం లైన్స్ క్లబ్ సెంట్రల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రామకోటి రాయడానికి పూనుకోవటం ఒక మంచి కార్యమని, రామకోటి రాసేవారికి, శుచి, శుభ్రత, పవిత్రత, ప్రశాంతత అలవాటు అవుతుందని, రామకోటిని నిష్ఠతో రాస్తే అనుకున్న కార్యాలన్నీ తప్పక సిద్ధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సెంట్రల్ సభ్యులు, జెసిఐ శ్రీకాకుళం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# అయోధ్య రాముడు జగదాభినందకారకుడు

### - శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ గుండ లక్ష్మీదేవి
### - రామాలయంలో ప్రత్యేక పూజలు

శ్రీకాకుళం జనవరి 22 (మేజర్ న్యూస్): తండ్రి మాటను జవదాటని తనయుడిగా, సోదరులను అభిమానించిన అన్నగా, భార్య దూరమైన నిరంతరం అమె కోసం పరితపించే భర్తగా, ప్రజల సంక్షేమం కోసమే వారి మాటకు విలువిచ్చిన రాజుగా ఎక్కడా ధర్మం తప్పకుండా మనిషి అనేవాడు ఇలా జీవించాలని చూపించినవాడు శ్రీరాముడని శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. శ్రీకాకుళం నగర్ కార్పొరేషన్ పరిధిలో గల స్థానిక విజేత హెూటల్ ఎదురుగా ఉన్న శ్రీరామ మందిరంలో అయోధ్య రామ మందిరంలో రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధర్మానికి ప్రతీక శ్రీరామచంద్రుడు అని అన్నారు. త్రేతాయుగంలో శ్రీమహావిష్ణువే లోక కల్యాణం కోసం రాముడిగా అవతరించి, దుష్ట శిక్షణ చేశాడని రామాయణం తెలుపుతుందని చెప్పారు. తండ్రి ఇచ్చిన మాట కోసం కట్టుబడి అరణ్యాలకు వెళ్లిన రాముడు ఇప్పటికీ ఎప్పటికీ ఆదర్శ మూర్తేనని పేర్కొన్నారు. రామాయణంలో రాముడి లక్షణాలు గురించి వర్ణిస్తూ షోడశ మహా గుణాలు ఆయనలో ఉన్నట్లు తెలిపారు. అయితే రాముడితోపాటు సీత, లక్ష్మణుడు, హనుమంతుడు కూడా కొన్ని ధర్మాలకు ప్రతీకలుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు బాబు, మీడియా కోఆర్డినేటర్ జామి బీమా శంకర్, రాష్ట్ర సెల్ ప్రధాన కార్యదర్శి రమణ మాదిగ, పొందూరు రమణయ్య, గార మండలం ప్రధాన కార్యదర్శి జల్లు రాజీవ్, రూరల్ మండలం యూత్ కర్రి చందు, జే సి.ఐ అధ్యక్షులు అనీల్, జామి హరీష్, జామి అనురాధ, ఆలయ ధర్మకర్త బారాటం శ్రీనివాస సత్యనారాయణ, జె సి ఐ ప్రతినిధులు మధు తదితరులు పాల్గొన్నారు.



# బాల రాముడిపై రవీంద్ర భారతి బాలల భక్తి



**నరసన్నపేట, జనవరి 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని రవీంద్ర భారతి పాఠశాల విద్యార్థులు బాల రాముని పై భక్తితో ర్యాలీ, పెద్ద పేట హనుమాన్ ఆలయంలోభజనలు నిర్వహించారు. అయోధ్యలోని బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా రవీంద్ర భారతి పాఠశాలలోని 8, 9వ తరగతి విద్యార్థులు అందరూ జైశ్రీరామ్, జైశ్రీరామ్ నినాదాలతో పాఠశాల నుండి పెద్ద పేట వీధి చివరివరకు ర్యాలీ నిర్వహించి, వీధి చివర్లో ఉన్న హనుమాన్ మందిరా నికి చేరుకొని అక్కడ భజనతో శ్రీరాముని పై తమ యొక్క భక్తిని చాటుకున్నారు. రాముని జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పితృ వాక్య పరిపాలకుడుగా ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపి మానవ మూర్తిగా అవతారమెత్తిన శ్రీరాముని జీవిత చరిత్ర రామాయణం గ్రంథాన్ని అందరూ పఠించాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ధర్మాన వాసుదేవరావు విద్యార్థులకు ఉద్బోదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రామునికి బగ్గు దంపతుల ప్రత్యేక పూజలు



**నరసన్నపేట, జనవరి 22, మేజర్‌న్యూస్:** అయోధ్య రామమందిరంలో దేశం గర్వించదగ్గ బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మాకివలస, మబుగాం గ్రామంలో గల పురాతన రామాలయంలో గల సీతారాముల వారిని దర్శించుకొని, స్వామి వారికీ పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించిన మాజీ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి -సుగుణమ్మ దంపతులు మరియు మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, నాయకులు కాయ రవి, యువత తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల విశ్రాంతి భవనం ప్రారంభోత్సవం



**నరసన్నపేట, జనవరి 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం పోతయ్య వలస హైవే జంక్షన్ వద్ద సీఎండిఎఫ్ 5 లక్షలతో నిర్మించిన ప్రయాణికుల విశ్రాంతిభవనం (బస్ షెల్టర్) ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ మరియు రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య మరియు నరసన్నపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామాలయాల్లో ప్రత్యేక పూజలు



**నరసన్నపేట, జనవరి 22, మేజర్‌న్యూస్:** అయోధ్యలో శ్రీరామాలయ దేవత మూర్తులు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా అయోధ్య శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ హిందూ ధార్మిక సంస్థలు పిలుపుమేరకు నరసన్నపేట పట్టణంలో గల పట్టణంలో గల శ్రీశ్రీశ్రీ సీతారామాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు శ్రీ స్వామి వార్లను భజన బృందం వారిఛే భజన కార్యక్రమం నిర్వహించారు. స్వామివార్లను. రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్, యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, నరసన్నపేట జడ్పిటిసి సభ్యుడు చింతు రామారావు నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్ వైయస్సార్ నాయకులు భక్తులు పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వార్లను దర్శించుకున్నారు భజన ముగింపు కార్యక్రమం తర్వాత శ్రీ మజ్జి గౌరమ్మ భజన బృందం సభ్యులను రాజీవ్ సేవా సంఘం తరపున సన్మానించడం జరిగిందని రాజీవ్ సేవా సంఘం అధ్యక్షులు పతివాడ గిరీశ్వరరావు తెలియజేశారు.

# ఆరోగ్య సురక్ష కంటికి కేసులు పూర్తి చేయాలి

### జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ బొడ్డే పల్లి మీనాక్షి



**శ్రీకాకుళం, జనవరి 22, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి నెల ఆఖరిలోగా జగనన్న ఆరోగ్య సురక్షలో కంటి ఆపరేషన్ల కోసం నమోదైన కేసులు పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బొడ్డేపల్లి మీనాక్షి తెలిపారు. సోమవారం సాయంత్రం కార్యాలయంలో ఎన్జీవో ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది వరకు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష లో నమోదైన కంటి అద్దాలు పంపిణీ, కాట్రాక్ ఆపరేషన్లు కోసం నమోదైన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫిబ్రవరి నెలాఖరులోగా నమోదు చేసుకున్న వారికి కంటి ఆపరేషన్లు, అద్దాలు పంపిణీ కార్యక్రమం సక్రమంగా జరిగేలా చూడాలని ఎ న్జీవో ప్రతినిధులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోలుశంకర్ ఫౌండేషన్, జేమ్స్, ఆసుపత్రులకు సంబంధించిన ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

సూర్య 17 శ్రీకాకుళం

# నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు

### - చర్యలు తీసుకోవాలని
### - ఏఐవైఎఫ్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు



**నరసన్నపేట, జనవరి 22, మేజర్‌న్యూస్:** జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా బ్లాక్ లలో మద్యం అమ్మకాలు చేస్తున్న బార్ అండ్ రెస్టారెంట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని శ్రీకాకుళం గ్రీవెన్స్ సెల్ లో డి ఆర్ వో గణపతి రావు ను ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పలు నియోజకవర్గాలు, మండలాలలో ఉన్నటువంటి మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా క్లోజింగ్ టైం అయిపోయినప్పటికీ దొడ్డిదారిన తెల్లవారు జామున 5:00 వరకు మద్యం విక్రయాలు చేస్తున్నారని, జిల్లాలో ఎక్కడ చూసినా మద్యం విచ్చలవిడిగా దొరుకుతుందని గౌరవ సుప్రీంకోర్టు సూచనలు పరిగణలోకి తీసుకోకుండా పాఠశాలలు, దేవాలయాలు, కోచింగ్ సెంటర్లు, జనావాసాల మధ్య మద్యం దుకాణాలను, బార్ అండ్ రెస్టారెంట్లను ఏర్పాటు చేసుకున్నారని వెంటనే పట్టణ కేంద్రాలకు దూరంగా వాటిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు అరవింద్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రామనామ స్మరణతో మారు మ్రోగిన నరసన్నపేట



**నరసన్నపేట, జనవరి 22, మేజర్‌న్యూస్:** అయోధ్య బాలరామ విగ్రహ ప్రాణప్రతిష్టాపన సందర్భంగా నిర్వహించిన సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్, బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్ డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. రామనామ జపంతో రామనామ స్మరణతో రామ అనే తీయని పదంతో నరసన్నపేట పట్టణం పులకించిపోయింది. ఇంటింటా జండాలు.. ఊరు వాడల రాముని భజనలు.. ఊరేగింపులు.. మనసు నిండా అయోధ్య రాము ని పదంతో నరసన్నపేట పట్టణం మురిసిపోయింది. ఆ అపురూపమైన ఘట్టానికి నరసన్నపేట పట్టణం వేదిక అయింది. నరసన్నపేట మేజర్ పంచాయతీ కార్యాలయం నుండి ప్రధాన మార్కెట్ మీదుగా దేశవానిపేట రామ మందిరం దర్శించుకుని పోలాకి రోడ్డు మీదుగా పురుషోత్తమ నగర్ రామా లయం వరకు సాగిన అయోధ్య బాల రాముని సంఘీభావ శోభా యాత్ర అత్యంత భావంతో సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట నియోజకవర్గం సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ మరియు రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొని శ్రీరా ముని జండా చేత పట్టుకుని అందరిలో భక్తి భావం మేలుకొలుపుతూ శోభా యాత్రను అత్యంత వైభవంగాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట పట్టణం చెందిన అన్ని వర్గాల వారు, నాయకులు వ్యాపారులు ఆధ్యాత్మికవేత్తలు విద్యార్థులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని హిందుత్వానికి జై కొట్టారు.

# ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల జాబితా

### ఆర్డిఓ రంగయ్య



**శ్రీకాకుళం, జనవరి 22, మేజర్ న్యూస్:** ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల జాబితా అందుబాటులో ఉంటుందని శ్రీకాకుళం ఆర్డీఓ(ఇఆర్ఓ) సిహెచ్. రంగ య్య సోమవారం వెల్లడించారు. ఎలక్షన్ కమీషన్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో ఓటర్ లిస్ట్ (ఫైనల్ రోల్) శ్రీకాకుళం నియోజకవర్గంలోని 279 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఎలక్ట్రోరల్ రోల్ పబ్లికేషన్ చేయడం జరిగిందని, అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల జాబితా అందుబాటులో ఉంటుందన్నారు. ఓటర్లు తమ పేర్లను పరిశీలించి తమ ఉన్నది లేనిది చూసు కోవాలన్నారు. శ్రీకాకుళం తహసీల్దార్ కె. వెంకటరావు పాల్గొన్నారు.

# పలాస మున్సిపాలిటీ లో పల్లెపల్లెకు టిడిపి



**పలాస, జనవరి 22, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రానున్నది టిడిపి ప్రభుత్వమని, వైసిపి నాయకులకు భయపడాల్సిన అవసరం లేదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబురావు అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి నాలుగో వార్డు శాంతి నగర్ లో సోమవారం పల్లెపల్లెకు టిడిపి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం, పలాస నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ హయాంలో పల్లపు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టిడిపి అందజేస్తామన్న పథకాలపై ప్రజలకు అవగా హన కల్పించాలన్నారు. కార్యక్రమంలో లోడగల కామేశ్వరరావు ,గురిటి సూర్యనా రాయణ, గాలి కృష్ణారావు, సవర రాంబాబు, కొవ్వూరు సురేష్, చెల్లూరి రామక్రిష్ణ, గోల చంద్రరావు, నబల్లి శ్రీను, కొత్త సత్యం,యవ్వారి మోహనరావు, రట్టి వెంకట రావు, మల్లా శ్రీనివాసరావు, ఉమాకాంత్, అంబటి కృష్ణమూర్తి , సార నోములు, కొండే నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం



**బాడంగి, జనవరి 22, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భోగి గౌరీ ఆధ్వర్యంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా సాగింది పేదలకు అందించే రేషన్ బియ్యం ఇంటింటికి అని పేరుకే చెప్తున్నారు కానీ సకాలంలో చేరడం లేదని కొన్ని గ్రామాల్లో పాత పద్ధతుల్లోనే రేషన్ షాపుల్లోనే రేషన్ సరుకులు అందిస్తున్నారని వైస్ ఎంపీపీ టు సింగిరెడ్డి భాస్కరరావు మరియు పలువురు ప్రజాప్రతినిధులుఅధికారుల్ని నిలదీశారు పాఠశాల అభివృద్ధినిధులు ప్రభుత్వం వేసినట్లే వేసి అందులో కొంత మొత్తము వేరే వివిధ జిల్లాలకు చెందిన పాఠశాలలకు ఆ నిధులను మళ్లించడం వెనుక కారణం ఏమిటి అని ఎంఈఓ రాజేష్వరిని గజరాయుని వలస ఎంపిటిసి పాలవలస గౌరు ప్రశ్నించారు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ విధంగా చేయడం జరిగిందని ఆమె సమాధానం చెప్పారు ఎరుకులపాకల గ్రామంలో పాలవలస భవానికి ఇల్లు మంజూరు చేసినట్లు చేసి రాజకీయ కారణాలతో ఆన్లైన్లో పేరు తప్పు చూపెడుతుందని నిర్లక్ష్యం వహించి దానిని మరుగున పెట్టేసారని ఆమెకు న్యాయం జరిగేటట్లు చర్యలు చేపట్టాలని ఎంపిటిసి పాలవలస గౌరు అధికారులను కోరారుఎస్సీ ఎస్టీ ప్రజా ప్రతినిధులను అధికారులు చులకనగా చూస్తున్నారని ప్రోటోకాల్ పాటించడం లేదని బాడంగి గ్రామ సర్పంచ్ కండి రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు గ్రామ ప్రథమ పౌరుడు గా ముందుగా గ్రామ సర్పంచ్ కు ప్రతి విషయం తెలియపరచమని కార్యదర్శులకు ఆదేశించడం జరిగిందని ప్రతి అధికారి కూడా సర్పంచు ఎంపీటీసీలకు ముందుగా ప్రతి విషయము తెలియపరచాలని ఎంపీడీవో ఆంజనేయులు అధికారులకు ఈ సందర్భంగా హెచ్చరించారు బాడంగి స్పెషల్ పాఠశాల నిర్మాణ భవనాలు తక్షణం చేపట్టాలని పలుసార్లు చెప్పినప్పటికీ దీని పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వచ్చే నిధులు నుండి తప్పనిసరిగా నిర్మాణం చేపడతామని ప్రభుత్వం దృష్టిలో దీన్ని పెట్టడం జరిగిందనిఎంఈఓ హామీ ఇచ్చారు తెంటువలస గ్రామ సర్పంచ్ తెంటు చిరంజీవి రావు మాట్లాడుతూ మండలంలోని ప్రతి పాఠశాలలోనూ తప్పనిసరిగా శాశ్వత కిచెన్ షెడ్డు ఏర్పాటు చేయాలని గాలి వానలకు వర్కర్స్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గాలికి ఎప్పుడన్నా షెడ్డు కూలితే విద్యార్థులకు పని వారికి జరగరానిది ఏదైనా జరిగితే ఎవరిది బాధ్యత అని ఆయన ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో వారి తో పాటు జడ్పిటిసి రామారావు ఎంపీడీవో ఆంజనేయులు వైస్ ఎంపీపీలు బి రమేష్ నాయుడు సింగిరెడ్డి భాస్కరరావు ఎంపీపీ ప్రతినిధి తెంటు మధుసూదనరావు తాసిల్దార్ అజూ రఫీ జాన్ఇఓపిఆర్డిఓ సూర్య నారాయణ పలువురు అధికారులు పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన గ్రామాల్లో శ్రీరామ ప్రతిష్ట మహోత్సవం



**బొబ్బిలి, జనవరి 22, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం రాజచెరువువలస గ్రామంలో సోమవారం అయోద్యలో శ్రీరాముని ప్రతిష్టామహోత్సవ సందర్భంగా సమరసతసేవాఫౌండేషన్ మరియు తి.తి.దే ద్వారా నిర్మించిన శ్రీరామమందిరానికి అలంకరణ చేసికొని గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా డివిజన్ ధర్మప్రచారకులు ధూపంవాసు మాట్లాడుతూ ధర్మప్రభువు కుటుంబాలకు సమాజానికి ఆదర్శపురుషుడు అయినటువంటి శ్రీరాముని యొక్క ఆశీస్సులు అందరికీ కలిగి సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు.ఆలయ అర్చకులు మొయ్యివెంకటరమణ బాలవికాసకేంద్రం ఆచార్యుడు రాయలపాపారావు, మహిళలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర మండల క్రికెట్ పోటీలు ముగింపు

**రావికమతం, జనవరి 22, మేజర్‌న్యూస్:** ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు ఆదివారంనాటితో ముగిసేయని ఎండిఓ వెంకన్న బాబు తెలిపారు. ఈనెల 14 నుంచి 21 వ తేదీ వరకు 22 సచివాలయ పరిధిలోని జరిగిన పోటీల్లో విజేతలు మండల స్థాయిలో రావికమతం జిల్లా పరిషత్ హై స్కూల్లో పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో పురుషుల కబాడీ పోటీలో మరుపాక సచివాలయం, షటిల్ బ్యాట్మెంటన్ రావికమతం, కోకో తోటకూర పాలెం, వాలీబాల్ చినపాచిల సచివాలయం, క్రికెట్ రావికమతం సచివాల జట్లు గెలుపొందాయి అలాగే మహిళా విభాగంలో కబాడీ పోటీల్లో చిన పాచిల సచివాలయం షటిల్ బ్యాడ్మింటన్ లో గుడివాడ, కోకో మరుపాక వాలీబాల్ చినపాచిల, క్రికెట్ రావికమతం సచివాలయ జట్లు గెలుపొందాయి. ఈ క్రీడాకారులు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## నిబంధనలకు విరుద్దంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**లక్కవరపుకోట, జనవరి 22, మేజర్‌న్యూస్:** మండలం లోని సోంపురం సమీపం లో బెల్ట్ షాప్ నిర్వహించే నిమిత్తం నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనం పై మద్యాన్ని తరలిస్తున్న ఆరిగి పాలెం గ్రామానికి చెందిన సన్యాసిరావు అనే వ్యక్తిని సోమవారం వాహనాల తనిఖీ సమయం లో ఎల్ కోట ఎస్ గోపాలరావు పట్టుకొని అతని వద్ద నుంచి 72 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు ఇతని పై ఎక్సయిజ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు అక్రమ మద్యం తరలింపు బెల్ట్ షాప్స్ నిర్వహణ ఇతర అసంగిక కార్యక్రమాలకు పాల్పడితే కేసులు తప్పవని ఎస్ ఐ సందర్భంగా హెచ్చరించారు

## ఆయుష్ ను పెంచేది ఆయుర్వేద వైద్యం

**తెర్లాం, జనవరి 22, మేజర్‌న్యూస్:** పే రుమాలి పి. హెచ్ సి లో విలీనమైన ఆయుర్వేద ఆసుపత్రి రోగులకు ఆరోగ్యానికి ఆయుష్ పెంచే దిశగా డాక్టర్ శెట్టి శ్రీనివాసరావు వైద్య సేవలు అందిస్తున్నారు. తొలుత నేమలాం లో ఏర్పాటు కాబడిన ఆసుపత్రి రాష్ట్ర ఆరోగ్య సంస్థ ఆదేశాల మేరకు పే రుమాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి నేటి వరకు ఎంతోమందికి ఆయుర్వేద వైద్యం అందిస్తూ సేవలు అందిస్తున్న డాక్టర్ శెట్టి శ్రీనివాసరావు అభినందనీయులే. ఇప్పటికే నేమలాం సీతారాం పురం డి.గద బ వలస పేరుమా లి జగన్నాథ వలస పూను వలస తదితర గ్రామాల నుంచి రోగులు ఆయుర్వేదం వైద్యం తీసుకుంటూ ఆరోగ్య వంతులు కానున్నారు. ఆయుర్వేద వైద్యం వలస ప్ర క్క వ్యాధులు రాకుండా నిరోధించే శక్తి ఆయుర్వేద వైద్యం కి ఉందని డాక్టర్ శెట్టి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏ వ్యాధికీనా తమదగ్గర మందులు ఉన్నాయని దీర్ఘకాలిక వ్యాధిగస్తులు ఎవరైనా రావచ్చునని వచ్చి వైద్య సేవలు పొందాలని ఆయన ఆంకాక్షించారు. ఈ సందర్భంగా ఆయన తో పాటు వైద్య సిబ్బంది రాధిక తదితరులు ఉన్నారు.

## భీమిలి సభను విజయవంతం చేయాలి

**- బొబ్బిలి, బాడంగి మండలాల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలుతో నిర్వహించిన ఎమ్మెల్యే శంబంగి**



**బొబ్బిలి, జనవరి 22, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం భీమిలిలో ఈ నెల 27వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర వైసీపీ శ్రేణులతో నిర్వహించనున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పిలుపునిచ్చారు. సోమవారం బొబ్బిలి,బాడంగి మండలాల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు కార్యకర్తలుతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో 175/175 నియోజకవర్గాల గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని అందులో భాగంగానే ఉత్తరాంధ్ర నుంచే ఎన్నికల శంఖారావం పురించనున్నారు. కావున బొబ్బిలి నియోజకవర్గం నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి శంబంగి వేణుగోపాలనాయుడు, జడ్పీటీసీలు సంకిలి శాంతకుమారి, పెద్దింటి రామారావు,వైస్ ఎంపీపీలు అరసాడ శంకర్రావు, బొమ్మినాయని రమేష్, బాడంగి ఎంపీపీ ప్రతినిధి తెంటు మధు, మండల అధ్యక్షులు ఉత్తరావల్లి అప్పలనాయుడు, బొమ్మినాయని వెంకట నాయుడు, పిఏసీఎస్ అధ్యక్షులు బొమ్మి అప్పలనాయుడు, వంగపండు శ్రీరాములు నాయుడు,జిల్లా జెసిఎస్ ఇంచార్జ్ శంబంగి శ్రీకాంత్, జెసిఎస్ కన్వీనర్లు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## స్పందనలో సమస్యలు పరిష్కారం చూపరూ..!



**తెర్లాం, జనవరి 22, మేజర్‌న్యూస్:** జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎంపిడివో ఎస్ రామకృష్ణ కు వినతి పత్రాన్ని అందించారు. స్థానిక తె ర్లాం లో 306- 1 సర్వే లో 4-52 నందు గల కృషం నాయుడు చెరువు దురాక్రమణ కు గురైందని స్థానిక రైతు ఎస్.కొండల రావు స్పందనలో పిర్యాదు చేశారు. చెరువుకు ఆనుకోని ఉన్న నూతనంగా నిర్మించ నున్న సింగపూరు సిటీ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని ఆయనతో పాటు మరికొంత మంది ఎంపీడీవో ఎస్ రామకృష్ణ దృష్టికి తీసుకు వెళ్లారు. బొండపల్లి మండలానికి చెందిన కాంట్రాక్టర్ రమణ తో పాటు మరికొంతమంది కలిపి చెరువు గర్భం లో ఈత కొలను నిర్మించే పనిలో ఉన్నారని వారు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై తహసీల్దార్ వారికి ఫిర్యాదు చేయగా రికార్డుల ప్రాప్తికి సర్వే రాళ్ళు వేయడం జరిగిందని ఆయన అన్నారనీ వారు పేర్కొన్నారు. అయితే కేవలం రాజకీయ పలుకబడితో నిర్మాణం చేపడుతున్నారని తక్షణమే ఆ నిర్మాణాన్ని నిలుపద ల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అదే విధంగా స్థానిక విశ్రాంతి వీఆర్వో నర్శుపల్లి రమణ తనకు సి పి ఎస్ నగదు ప్రాన్ అకౌంట్లో జమ అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని అలాగే గ్రామంలో ఉన్న క్రీస్తు ప్రార్థన మందిరంలో 25 కుటుంబాలవారు ఉన్నామని మాకు స్మశాన వాకిటి కు స్థలం గుర్తించి ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు తమ పిర్యాదు లో పేర్కొన్నారు. కార్య క్రమంలో వారితో పాటు మండల పరిషత్ రెవెన్యూ విద్య వైద్య తదితర అదికారులు అన దికారులు పాల్గొన్నారు.

17 సూర్య విజయనగరం

## కొవ్వాడలో శ్రీరామస్మరణతో పునీతం

**- అయోధ్య ఆకృతిలో ప్రత్యేక దీపారాధన**
**- అలరించిన చిన్నారుల కోలాట ప్రదర్శన**



**పూసపాటిరేగ, జనవరి 22, మేజర్‌న్యూస్:** మండలంలోని కొవ్వాడ అగ్రహారం రామాలయం వద్ద శ్రీరామనామస్మరణతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అయోధ్యలో జరుగుతున్న బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా కొవ్వాడ గ్రామంలోని అయోధ్య తరహాలో దీపారాధన ఆకృతి ఆకట్టుకుంది. సర్పంచ్ కోట్ల రఘు సమక్షంలో స్థానిక రామాలయంలోని శ్రీరామునికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయంలోని పరిసర ప్రాంతాలతో కలిపి 1200 వరకు ప్రత్యేక దీపారాధన ఆకట్టుకుంది ఈ దీపారాధన నిర్వహించేందుకు ప్రతి ఇంటి నుంచి జ్ఞాన జ్యోతులను వెలిగించేందుకు మహిళలు పోటీపడ్డారు. జ్యోతులను వెలిగించడంతోపాటు శ్రీరామ స్మరణ తో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మికతను సంతరించుకుంది. చిన్నారుల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. సీతారాముల చరిత్రను వివరించే పలు ప్రదర్శనలు అక్కడ ఉన్న భక్తులను పరవశింపజేసింది. అలాగే వచ్చిన భక్తులందరికీ స్థానిక సర్పంచ్ కోట్ల రఘు సమకూర్చిన తీర్థప్రసాదాలను అందజేసి భక్తి భావాన్ని చాటుకున్నారు.

## శ్రీ బాలరాముడు ప్రాణ ప్రతిష్ట మహోత్సవం



**బొబ్బిలి, జనవరి 22, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణం లో శ్రీ బాలరాముడు ప్రాణ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సోమవారం పాత బస్టాండ్ లో గల అభయ ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో భక్తులు పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అనంతరం చారిత్రాత్మకమైన శ్రీ రామజన్మభూమి అయినటువంటి అయోధ్యలో 550 సంవత్సరాల తర్వాత శ్రీ రామ మందిరం నిర్మాణం మరియు శ్రీబాలరాముడు ప్రాణ ప్రతిష్ట జరగడం యావత్ భారతావని పండగ జరుపుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా బొబ్బిలి టౌన్ లోగల ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర జనసేన పార్టీ ఆధ్వర్యంలో శ్రీ రాములవారి జెండాలు మరియు పులిహోర ప్రసాదంగా పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మండల అధ్యక్షులు గంగాధర్ సంచాన, యువ నాయకులు, రాజా పళ్లెం, శివశంకర్ పోతల,యందువ సత్యనారాయణ, గేదెల శివ,నరేష్ కలిశెట్టి, కిరణ్ రేవళ్ల,బేతనపల్లి జగన్, సాయి,సంతోష్, జాన్, చరణ్ అలాగే వీరమహిళలు, రమ్య, తులసి,సంతోషి తదితరులు పాల్గొన్నారు.

17 సూర్య పార్వతీపురం

## 385 మంది అంగన్వాడి కార్యకర్తలు చేరిక

**20 మందికి తొలగింపు ఉత్తర్వులు జారీ**

**పార్వతిపురం, జనవరి 22, మేజర్‌న్యూస్:** జిల్లాలో సోమవారం 385 మంది అంగన్వాడి కార్యకర్తలు, 260 మంది సహాయకులు (ఆయాలు) విధుల్లో చేరారని జిల్లా మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి, సాధికారిత అధికారి ఎం ఎన్ రాణి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం విధుల్లో చేరిన వారితో సహ ఇప్పటి వరకు మొత్తం 976 మంది అంగన్వాడి కార్యకర్తలు, 717 మంది సహాయకులు విధుల్లో ఉన్నారని ఆమె తెలిపారు. విధుల్లో చేరని వారికి తొలగింపు ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సోమవారం 20 మందికి తొలగింపు ఉత్తర్వులు రిజిస్టర్డ్ పోస్టులో పంపించామని, మిగిలిన వారికి ఉత్తర్వులు సిద్ధం చేస్తున్నామని ఆమె చెప్పారు.

## ఎస్ కె పాడు పార్కు పనులు పూర్తి చేయాలి



**గుమ్మలక్ష్మీపురం, జనవరి 22, మేజర్‌న్యూస్:** ఎస్ కె పాడు పార్కు సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్ ఆదేశించారు. గుమ్మలక్ష్మీ పురం మండలంలో ఎస్ కె పాడు ఉద్యాన నర్సరీలో చేపడుతున్న పర్యాటక సుందరీకరణ పనులను ప్రాజెక్టు అధికారి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనులు చేపట్టడంలో జాప్యం చేయరాదని స్పష్టం చేశారు. పర్యాటక నిలయాలుగా ఈ ప్రాంతం మారాలని, ఇచ్చట ప్రకృతి రమణీయతలు, వాగులు, జలపాతాలు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తాయని అనారు. ఒకసారి పర్యాటకులు సందర్శిస్తే మరపురాని అనుభూతి కలుగుతుందని ఆయన చెప్పారు. పార్కు మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా కొనుగోలు చేసిన సామగ్రిని ప్రాజెక్టు అధికారి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారి జె శాంతీశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధపురం లో రాముడు ఊరేగింపు

**మహిళల కోలాటం..యువకుల పల్లకి**



**పార్వతిపురం రూరల్, జనవరి 22, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జగన్నాధపురం లో వెలిసినటువంటి అతి పురాతనమైన రామాలయంలో సోమవారం రాముని వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఊరేగింపు చేపట్టారు. జగన్నాధపురం ప్రజలంతా ఏకమై ఈ రామ ఘట్టాన్ని అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం జగన్నాధపురం పురవీధుల్లో స్వామివారికి ఊరేగించగా మహిళలు భక్తి భావంతో కోలాటం ఆడుతూ ముందుకు సాగారు .యువకులు అయితే జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ స్వామివారిని పల్లకిని మోస్తూ ముందుకు సాగారు. అయోధ్యలో రామ మందిర ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా తమ గ్రామంలో గల రాముని కూడా ప్రత్యేక పూజలు నిర్వహించమని పెద్దలు తెలిపారు .రానున్న రోజుల్లో కూడా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని సందర్భంగా వారు అన్నారు. రాముని పల్లకికు ప్రత్యేక హొదా అలంకరణ చేసి జైజై ధనల మధ్య జై శ్రీరామ్ అంటూ యువకులు పెద్దలు మహిళలు తమ తమ భక్తీ భావాలను చాటుకున్నారు.

## 25న ఓటరు దినోత్సవంపై చిత్ర లేఖన పోటీలు



**పార్వతిపురం, జనవరి 22, మేజర్‌న్యూస్:** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈ నెల 25వ తేదీన జిల్లా స్థాయి చిత్ర లేఖన పోటీలు నిర్వహిస్తున్న ట్లు రెవిన్యూ డివిజనల్ అధికారి కె హేమలత తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. "ప్రజా స్వామ్యంలో ఓటు ప్రాధాన్యత" అను అం శం పై జిల్లా స్థాయి చిత్ర లేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ పో టీలు 25వ తేదీ ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు జిల్లా కలక్టరు కార్యాలయ ప్రాంగణంలో జరుగుతుందని అన్నారు. పోటీలలో పాఠశాల, కళాశా ల విద్యార్థులు, ఆసక్తిగల పౌరులు పాల్గొనవచ్చని తెలిపారు. చిత్ర లేఖన పోటీలకు సంబంధించి కాన్వాస్ పేపర్ ను సరఫరా చేయడం జరుగుతుందని, ఇతర సామగ్రిని పోటీలో పాల్గొంటున్న విద్యార్థులు, అభ్యర్థులు తీసుకురావాలని ఆమె స్పష్టం చేశారు.

## ప్రమాద వేళ ప్రాథమిక చికిత్స కీలకం

**- డి ఎం ఓ జగన్మోహన్రావు**



**పార్వతీపురం రూరల్, జనవరి 22, మేజర్‌న్యూస్:** ప్రమాద జరిగిన వేళ ఆ క్షతగాత్రుడికి అక్కడికక్కడ అందించే ప్రాథమిక చికిత్స ఎంతో కీలకమని ఇది ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడేందుకు ఎంతగానో దోహదపడుతుందని జిల్లా మలేరియా అధికారి జగన్మోహన్రావు అన్నారు. ప్రాథమిక చికిత్స యొక్క ఆవశ్యకతను వివరిస్తూ స్థానిక జనవిజ్ఞాన వేదిక మరియు హ్యూమన్ హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు జరిగింది. స్థానిక గిరిజన సామాజిక భవనంలో జరిగిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా డిఎంఒ హాజరై కొని సూచనలు ఇచ్చారు. ప్రతి ఒక్కరు కూడా ప్రాథమిక చికిత్స ఏ విధంగా చేయాలి ప్రమాదం జరిగినప్పుడు అది ఎంతగానో ఉపయోగపడుతుంది అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. క్షతగాత్రులను అధిక శాతం రక్తస్రావం జరిగితే వారు మృతి చెందే పరిస్థితి ఉందని అందుకే రక్తం పోకుండా క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించాలని అలాగే గుండెపోటు వచ్చినప్పుడు వాటి యొక్క లక్షణాలు గుర్తించి చికిత్స మొదట్లోనే అందిస్తే ప్రాణహాని లేకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వేదం సెంటర్లో దీప యజ్ఞం



**పార్వతీపురం, జనవరి 22, మేజర్‌న్యూస్:** అయోధ్య బాలరాముని ప్రతిష్ఠ సందర్భంగా వేమకోటి వారి వీధి, చాకలివీధి, మద్దాల వీధి, రెల్లివీధి, రెడ్డివీధి, పరిసర ప్రాంత రామ భక్తులు దీపాలు వెలిగించి రామనామాన్ని స్మరిస్తూ భజనలు చేశారు. ఈ కార్యక్రమం వేమకోటి శివప్రసాద్ శర్మ దంపతులు దీపప్రజ్వలనం చేసి ప్రారంభించగా వేమకోటి నరహరి శాస్త్రి దంపతులు వనరులు సమకూర్చగా కొత్త గుండు రామారావు ప్రసాద వితరణ చేశారు. వేద మంత్ర పఠనాన్ని వేమకోటి శశిభూషశర్మ, నాగభూషణశర్మ, ప్రణయ్ శర్మ, శివ శర్మ, బదరి శర్మ, అంపోలు కృష్ణమూర్తి, ముట్నూరు నర్సింహ మూర్తి చేయగా పాకల సన్యాసిరావు ఎస్.గంగ రాజు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వేమకోటి వివేకానంద్ సుప్రియ దంపతులు ఉత్సవ మూర్తులకు లోకకల్యాణార్థం పూజలు నిర్వహించారు. ప్రాంగణమంతా రామనామంతో మార్మోగింది.

## ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పూర్తి చేయాలి



**పార్వతీపురం, జనవరి 22, మేజర్‌న్యూస్:** ఆరోగ్యశ్రీ కార్డులను అర్హులందరికీ వెంటనే పంపిణీ పూర్తి చేయాలని జెఏఎస్ జిల్లా పర్యవేక్షణాధికారి మరియు స్టేట్ టిబి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టి.రమేష్ ఆదేశించారు. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు ఆధ్వర్యంలో ప్రోగ్రాం అధికారులకు సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ టి. రమేష్ పలు సూచనలు చేశారు. మండలాలు, సచివాలయాల వారీగా ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ నివేదికలను ఆయన పరిశీలించి, ఎక్కువగా పెండింగ్ ఉన్న ప్రాంతాల్లో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. ఈ మేరకు ఆయా పరిధిలో పర్యవేక్షణ చేయాలని ప్రోగ్రాం అధికారులను ఆయన ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్షలో గుర్తించిన రిఫరల్స్ కు వెంటనే సంబంధిత ఆసుపత్రుల్లో చికిత్స పూర్తి అయ్యేలా తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.అందుకు అవసరమైన రవాణా ఖర్చులను ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జెఏఎస్-2 ప్రోగ్రాం పకడ్బందీగా నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. అందజేస్తున్న వైద్య సేవలను ఆరోగ్యశ్రీ కర పత్రికల ద్వారా ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీతంపేట, పార్వతీపురం డిప్యూటీ డిఎంహెచ్ఓ లు డాక్టర్ విజయపార్వతి, డాక్టర్ శివకుమార్, డిఐఓ డాక్టర్ టి.జగన్మోహనరావు, డిఎల్ఏటిఓ డాక్టర్ శ్యామ్ కుమార్, ఎఫ్పిపి నోడల్ అధికారి డాక్టర్ వినోద్ కుమార్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సాలూరులో శ్రీరాముని ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు



**సాలూరు, జనవరి 22, మేజర్‌న్యూస్:** పట్టణములో అయోధ్యలో రాముని ఆలయ ప్రతిష్ట సందర్భంగా ఉదయం 11 గంటలకి డబ్బు వీధి రామ మందిరం నుండి శ్రీరాముని ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు చేయడం జరిగింది రాలి మెయిన్ రోడ్ డీలక్స్ సెంటర్ శివాజీ సెంటర్ మీదుగా రాముని భక్తి పాటలతో భక్తులు పాల్గొన్నారు డబ్బే వీధి రామ భక్తులు మహిళలు కోలాటంతో ఊరేగింపు చేశారు భక్తులు రెడ్డి ధర్మ గౌడు రమణ డబ్బు వీధి భక్త బృందం పాల్గొన్నారు.

# జీవీఎంసీలో 'డయిల్ యువర్ మేయర్'కు 15, 'జగనన్నకు చెబుదాం"కు 81 వినతులు

-నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

**విశాఖపట్నం, జనవరి-22, మేజర్‌న్యూస్:-** నిర్ణీత సమయం లో ప్రజలు పెట్టుకున్న అర్జీలను పరిష్కారించాలని జివిఎంసి అధికారులకు నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, జివిఎంసి కమీషనరు సిఎం సాయికాంత్ వర్మ ఆదేశించారు. సోమవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యలయం లో జరిగిన "డయిల్ యువర్ మేయర్", "జగనన్నకు చెబుదాం" (స్పందన) కార్యక్రమములో పాల్గొని అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భముగా వారి ఇరువురు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "డయిల్ యువర్ మేయర్" కు 15, "జగనన్నకు చెబుదాం" కార్యక్రమములో 81 అర్జీలు స్వీకరించడమైనదని తెలిపారు, అందులో డయిల్ యువర్ మేయర్ కార్యక్రమములో అడిసినల్ కమీషనర్ (పబ్లిక్ హెల్త్) -01, ఇంజినీరింగు విభాగామునకు 03, పట్టణ ప్రణాళిక విభాగమునకు 04, రెవెన్యూ విభాగముకు 01, ప్రజారోగ్య విభాగమునకు 04, పిడి(యుసిడి) విభాగమునకు 02 మొత్తం 15 కాల్స్ వచ్చాయని తెలిపారు. అలాగే జగనన్నకు చెబుదాం కార్యక్రమములో ఒకటవ జోన్ కు 01, రెండవ జోన్ కు 14, మూడువ జోన్ కు 16, నాల్గవ జోన్ కు



04, ఐదవ జోన్ కు 09, ఆరవ జోను కు 19, ఎనిమిదవ జోన్ కు 08, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 10 ఫిర్యాదులు అందాయిని తెలిపారు. అలాగే పరిపాలనా విభాగానికి 03, రెవెన్యూ విభాగముకు 04, ప్రజారోగ్య విభాగమునకు 03, పట్టణ ప్రణాళిక విభాగమునకు 51, ఇంజినీరింగ్ విభాగమునకు 12, మొక్కల విభాగానికి 03, యుసిడి విభాగానికి 05 ఫిర్యాదులు వచ్చాయని వారు తెలిపారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన మేయరు సంబంధిత అధికారులు మూడు రోజుల్లో లేదా నిర్ణీత సమయంలో అర్జీలను పరిష్కరించాలని, వచ్చిన ఫిర్యాదులు ఎన్ని పరిష్కరించినవి, లేనివి అనే వివరాలతో తర్వాత వచ్చే వారం డయిల్ యువర్ మేయర్, జగనన్నకు చెబుదాం కార్యక్రమములో తెలియపరచాలని అధికారులకు మేయరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎస్.ఎస్.వర్మ, డా.వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజినీరు రవి క్రిష్ణం రాజు, సిసిపి సురేష్ కుమార్, చీఫ్ మెడికల్ ఆఫీసరు డా.నరేష్ కుమార్, ఎగ్జామీనర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, కార్యదర్శి పి నల్లనయ్య, ఎఫ్.ఎ %ు% ఎ.ఓ మల్లికాంబ, అన్ని జోన్ల పర్యవేక్షక ఇంజినీర్లు, డిపిఓ చంద్రిక, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసరు డా.కిషోర్, బయోలజిస్ట్ సాంబమూర్తి, డిసిపిలు, ఏసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పట్టణ కార్యాలయంలో మంత్రి అమర్‌నాథ్ జన్మదినోత్సవాలు

### పేదలకు దుప్పట్లు పంపిణీ



అనకాపల్లి, జనవరి 22, మేజర్ న్యూస్: అనకాపల్లి వైఎస్సార్సీపీ కార్యాలయంలో అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పెద్దిశెట్టి గోవింద్ అధ్యక్షతన పార్టీ అనకాపల్లి సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మంత్రి అమర్నాథ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యకర్తల నడుమ కేకే కట్టింగ్ నిర్వహించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేసి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, ఎంపిపి గొర్లి సూరిబాబు, పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామ రాజు, జాజుల రమేష్, కసింకోట మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్, ఎంపిపి కలగా గున్నయ్య నాయుడు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 12,73, 591 మంది ఓటర్లు

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, జనవరి 22, మేజర్ న్యూస్: జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం 12 లక్షల 73 వేల 591 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన జిల్లా ఓటర్ల తుది జాబితాను ప్రకటించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అక్టోబర్ 27వ తేదీన హెచ్చరించిన ముసాయిదా జాబితా ప్రకారం మొత్తం ఓటర్లు 12 లక్షల 57 వేల 707 మంది పురుషులు, 6 లక్షల 44 వేల 516 మంది స్త్రీలు కాగా 47 మంది థర్డ్ జెండరు ఉండగా, సోమవారం ప్రకటించిన జాబితా ప్రకారం 6 లక్షల 20వేల 48 మంది పురుషులు, 6లక్షల 53 వేల 505 మంది స్త్రీలు, 38 మంది థర్డ్ జెండర్ ఉన్నారని చెప్పారు. నికరంగా 6904 మంది పురుషులు, 8989 మంది స్త్రీలు పెరుగగా థర్డ్ జెండర్లో 9 మంది తగ్గారని మొత్తంగా 15 వేల 884 మంది ఓటర్లు పెరిగినట్లు చెప్పారు. గత మూడు నెలల నుండి మార్పులు చేర్పులలో అన్ని విషయాలు పరిగణనలోనికి తీసుకుని క్షుణ్ణంగా తనిఖీ చేసి వాస్తవాలు ఆధారంగా తుది జాబితా తయారు చేయడం జరిగిందన్నారు. వివిధ పార్టీల వారు తెలియజేసిన సందేహాలు అన్నిటికీ సమాధానాలు ఇవ్వడమైనదన్నారు. ఓటర్ల జాబితాలో ఇంకా మార్పులు చేర్పులు చేసుకొనవచ్చును కానీ ఏక మొత్తంగా మార్పులకు గాని చేర్పులకు గాని వీరు లేదని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా ఫారం 6, ఫారం 7 లను సమర్పించవలసి ఉంటుందన్నారు. ఎన్నికల తేదీలు ప్రకటించిన తరువాత నామినేషన్ వేయడానికి ఆఖరి తేదీకి 10 రోజుల ముందు వరకు మార్పులు చేర్పులు తొలగింపులు చేయవచ్చని వివరించారు. రాజకీయ పార్టీల వారికి ఎటువంటి సందేహాలు అనుమానాలు ఉన్నా నేరుగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావచ్చని ఈఆర్వో లేదా ఏఈఆర్ఓ లను సంప్రదించవచ్చన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.దయానిధి, ఈఆర్ఓ లైన అనకాపల్లి నర్సీపట్నం ఆర్డీవోలు ఏ.చిన్నికృష్ణ, హెచ్.వి. జయరాం, ఎస్ డి సి లు ప్రమీల గాంధీ, రామలక్ష్మి, మనోరమ, పి ఈ ఎం రాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.నాగ జగదీశ్వరరావు (తెలుగుదేశం) గొర్లె సూరిబాబు (వైసిపి) పి.నాగేశ్వరరావు (బిజెపి) కే. హరినాధ బాబు (ఆమ్ ఆద్మీ), సంతోష్ (కాంగ్రెస్) ఆర్. శంకర్ (సిపిఎం) జి.చిన్నారావు (బీఎస్పీ) ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ లక్ష్మీదేవి, డిటి రవికుమార్ ఎస్ఎ తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన ఎమ్మెల్యే వాసుపల్లి ప్రయత్నం

### త్వరలో క్యాబినెట్ కు వెంకటేశ్వర మెట్ట ప్రాంత వాసుల కల

### అడిషనల్ సెక్రటరీ రేవు ముత్యాల రాజు, ఐఏఎస్ ను కలిసిన ఎమ్మెల్యే

**విశాఖపట్నం, జనవరి-22, మేజర్‌న్యూస్:-** విశాఖ దక్షిణ నియోజకవర్గం మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఎంతో కృషి ఫలిస్తుంది. అలాగే ఇక్కడ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన నిర్విరామంగా పనిచేస్తూ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నారు. ప్రభుత్వ నిధులతోనే కాకుండా తన సొంత నిధులతో కూడా పలు సేవా కార్యక్రమాలను చేపడుతూ ప్రజల మనిషిగా కొనియాడబడుతున్నారు. ఈ క్రమంలోనే అల్లిపురం వెంకటేశ్వర మెట్ట నివాసుల ఎండోమెంట్ సమస్య కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా అలాగే ఉండిపోయింది. ఈ సమస్యపై అక్కడ స్థానికులు కొన్నేళ్లుగా పోరాటం చేస్తూనే ఉన్నారు. కానీ ఏ ప్రభుత్వంలో కూడా వారికి న్యాయం జరగడం లేదు. చివరకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వారికి న్యాయం చేసేందుకు సంకల్పించారు. ఈ క్రమంలో ప్రభుత్వ పెద్దలను కలిసి వారి సమస్యలను నివేదించారు. అక్కడ వారి పరిస్థితిని వివరించారు. అడిషనల్ సెక్రటరీ రేవు ముత్యాల రాజు, ఐఏఎస్ %ు చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ సాయి ప్రసాద్, ఐఏఎస్ లను కలసి పూర్తి వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఒక మెమోరాండం కూడా అందించారు. ఈ సమస్యను ఆయన ఈ నెల 30వ తేదీన జరగబోయే క్యాబినెట్లో పెట్టినట్లు చెప్పారని వాసుపల్లి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూదశాబ్దాలుగా ఉన్న సమస్యకు త్వరలో పరిష్కారం రానున్నట్లు వెల్లడించారు. అల్లిపురం వెంకటేశ్వర మెట్ట పరిసర ప్రాంతాల్లో ఉంటున్న నివాసులకు సంబంధించిన సమస్య దశాబ్దాలకు కొనసాగుతూనే ఉందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన, ఎంతమంది ఎమ్మెల్యేలు వచ్చినా వీరి సమస్య లాగా ఉందని చెప్పారు. స్థానికుల విజ్ఞప్తితో వీరి సమస్యపై దృష్టి సారించడం జరిగిందన్నారు. దీంతో తాడేపల్లిగూడెం వెళ్లి ఇక్కడున్న వారికి గాజువాక పరిసర ప్రాంతాలలో నివాసాలు ఏర్పాటు చేసుకునేందుకు అనుకూలమైన హామీని తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర మెట్ట, స్థిర నివాసులు ఈ ప్రాంతంలో తాత, ముత్తాతలు గత 100 నుండి 150 సంవత్సరములు నుండి 500 కుటుంబాలు పైబడి నివాసము వుంటున్నారని అన్నారు. రిజిష్టరు క్రయ దస్తావేజుల ప్రకారం ఉన్న విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకొని, ప్రభుత్వనికి ఇంటి పన్నులు, విద్యుత్ రుసుములు చెల్లిస్తు నివాసము ఉంటున్నారని చెప్పారు. వారి పెద్దలు బల్లిగిరి వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణములో ప్రత్యేక పాత్ర పోషించి గుడిని నిర్మించారని పేర్కొన్నారు. అప్పటి నుండి స్థానిక ప్రజలు పూజలు



చేసుకునేవారన్నారు. 1971 సంవత్సరంలో వెంకటేశ్వర స్వామి గుడిని అక్కడి పెద్దలు దేవదాయ దర్మదాయ శాఖకు అప్పగించారని వెల్లడించారు. 2003వ సంవత్సరంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఈ.ఓ. రిజిస్ట్రేషన్ శాఖకు లేఖ రాసి ఈ భూములు దేవదాయశాఖ భూములు అని, వాటిపై ఏ విధమైన లావాదేవిలు జరగరాదని రిజిష్టర్ కు లేఖ రాయడం జరిగిందని చెప్పారు. అప్పటి నుండి రిజిస్ట్రేషన్ అధికారులు రిజిస్ట్రేషన్స్ నిలిపి వేశారని అక్కడే భూములు 22 ఏ లోకి రావన్నారు. రాష్ట్రంలోని ఇతర దేవాదాయ భూములు అక్రమదారులతో వీరిని పోలుస్తూ, దురక్రమదారులుగా భావించి వీరి మా ఇంటి రిపేరులు నిమిత్తం గాని, పిల్లలు చదువుల విషయంలోగాని, పెళ్ళిల విషయంలో గాని, లోనులు తీసుకుందాము అన్న వారి ఇంటి రిజిస్ట్రేషనులు జరగకపోవడం వలన అనేక మంది చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ తర్వాత వారు సంబంధిత అధికారులకు తమ సమస్యను విన్నవించుకున్నారు. అనంతరం తాను ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని వారికి న్యాయం చేయాలని దృక్పథంతో వారి సమస్యను తాడేపల్లిగూడెం లో ఉన్న సీఎం పిఏ ధనుంజయ రెడ్డి ను కలిసి ఆ సమస్యకు పరిష్కార మార్గం చూపాలని విన్నవించానని చెప్పారు. దీంతో అటు నుంచి సానుకూల స్పందన రావడం జరిగిందన్నారు. అలాగే నేడుఅడిషనల్ సెక్రటరీ రేవు ముత్యాల రాజు, ఐఏఎస్ ను కూడా సమస్యను వివరించడం జరిగిందన్నారు. దీనిని క్యాబినెట్లో పెట్టినట్లు ఆయన తెలియజేశారని అన్నారు. వెంకటేశ్వర మెట్ట నివాసుల సమస్య త్వరలో పరిష్కారం కాబోతున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు

## ఘనంగా గుండాలమ్మ తీర్థం



పరవాడ, జనవరి22 ,మేజర్ న్యూస్:మండల కేంద్రమైన పరవాడలో వెలిసిన రెడ్డి వారి పేరంటాలు గుండాలమ్మ తల్లి తీర్థ మహోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వైసిపిరాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు లు అమ్మవారిని దర్శించుకొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు మరియు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందచేసి, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమరాధన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన పైల శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే ఈ గుండాలమ్మ తల్లి తీర్థ మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానిస్తూ, అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అమ్మవారి చల్లని చూపు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, సుభిక్షంగా ఆనందంగా ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సి అప్పలనాయుడు, జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , వై.సి.పి నాయకులు కాసు అంజిరెడ్డి , ఉప సర్పంచ్ బండారు రామారావు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్ల కనకారావు, వై.సి.పి నాయకులు బొద్దపు చిన్నారావు, పోతాల అప్పల నాయుడు, వర్రీ హరి,రెడ్డి చిన్న , రెడ్డి ఎర్రి నాయుడు, రెడ్డి నాగేష్, రెడ్డి గోపీ, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుడు మృతి

భీమునిపట్నం, జనవరి 22, మేజర్ న్యూస్ : ఉరివేసుకుని యువకుడు మృతి చెందిన సంఘటన భీమిలి లో జరిగింది. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం.... భీమిలి, నేరెళ్ళవలసకు చెందిన ఊళ్ళ కార్తీక్ (23) ఆరవ తరగతి వరకే చదివి ఇంటివద్ద ఖాళీగా ఉంటున్నాడు. అయితే కార్తీక్ తండ్రి వెంకటరావు ఏదైనా పని చేసుకోవచ్చు కదా అనీ తండ్రి అనడంతో మనస్థాపంతో తల్లితండ్రులు విధులకు వెళ్ళిపోగా, ఇంట్లో ఎవరూ లేనిసమయంలో కార్తీక్ ఉరివేసుకుని మృతి చెందినట్లు పోలీసులు చెప్పారు. ఊళ్ళ కార్తీక్ తండ్రి వెంకటరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమిలి ఎస్.ఐ పైడిరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వెస్ట్ ట్రాఫిక్ సీఐ గా శ్రీనివాసరావు...



మర్రిపాలెం, జనవరి 22 మేజర్ న్యూస్: విశాఖ వెస్ట్ సబ్ డివిజన్ ట్రాఫిక్ సీఐగా గుగ్గిలపు శ్రీనివాసరావు సోమవారం గోపాలపట్నం స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈయన 1998 బ్యాచ్ లో ఎస్సైగా సెలెక్ట్ అయ్యారు. విశాఖ రూరల్ లో ఎక్కువ కాలం పని చేసే అనుభవం కూడా ఉంది. శ్రీకాకుళంలో సీఐగా విధులు నిర్వహిస్తూ విశాఖ వి ఆర్ బదిలీపై వచ్చారు ట్రాఫిక్ విభాగంలో పనిచేయడం ఇదే తొలిసారి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెస్ట్ డివిజన్ ప్రాంతంలో ట్రాఫిక్ సజావుగా సాగే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

# వారంలో ఒక్కరోజు ప్రజా రవాణాను ఉపయోగిద్దాం

-నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

**విశాఖపట్నం, జనవరి-22, మేజర్‌న్యూస్:** వారంలో ఒక్కరోజు ప్రజా రవాణాను ఉపయోగించడం ద్వారా విశాఖ నగర కాలుష్యాన్ని అరికట్టవచ్చునని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి జివిఎంసికి ప్రజా రవాణా అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో చేరుకోగా, జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ సైకిల్ పై జివిఎంసి కార్యాలయానికి చేరుకొని వారిరువురు అందరికీ స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ, నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసి





యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయోగించే నిర్ణయం మేరకు జివిఎంసి ఉద్యోగులతో పాటు అందరము ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నామన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపధ్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా నగరంలో పర్యావరణ పరిరక్షణకు కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనపరమైన చర్యలు చేపడుతుందన్నారు. కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కళాశాలల యాజమాన్యం, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణాను వ్యవస్థను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణను పూర్తిగా నియంత్రించుటకు అందరూ సహకరించాలని మేయర్, కమీషనర్ విజ్ఞప్తి చేశారు.

## అంగన్‌వాడీల పై ప్రభుత్వ నిర్బందాన్ని ఖండీస్తూ రాస్తారోకో



పరవాడ జనవరి 22 మేజర్ న్యూస్:అంగన్వాడీలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ తాసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా మండల పరిషత్ కూడాలి లో రాస్తారోకో నిర్వహించారు. ఆది వారం అంగన్‌వాడీలను ఛలో విజయవాడ కు వెల్లకుండా సాయింత్రం,రాత్రి నుండి తుని, ఎక్కడ కనబడితే అక్కడ వాహనాలను నిలిపివేసి, అనకాపల్లి రైల్వే స్టేషన్ లో నిర్బంధించి విజయవాడలో నల్లజర్ల పోలీస్ స్టేషన్లో అంగన్వాడీల నిర్బంధించటం ఎక్కడపడితే అక్కడ రాష్ట్రంలో అంగన్వాడీలు ప్రయాణిస్తున్న బస్సులను వాహనాలను తనిఖీ చేసి ఇబ్బందులకు గురిచేసారు. తమ న్యాయమైన డిమాండ్లు తీర్చాలంటూ ఆందోళన దిగిన అంగన్వాడీలను ఇబ్బందులకు గురిచేయుడాన్ని ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చర్యలను తీవ్రంగా ఖండించారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ , 5వ జిల్లా అధ్యక్షురాలు పి మాణిక్యం, అంగన్వాడి యూనియన్ నాయకులు ఎం.శంకరమ్మ, పి చిన్నారి, పి. ప్రభ, పి వరలక్ష్మి, ఎస్ నారాయణమ్మ, డి జగదీశ్వరి, కర్రీ కనకమహాలక్ష్మి, కే. ధనలక్ష్మి డి చిన్నమ్మ, ప్రియ జితదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**అనకాపల్లి, జనవరి 22, మేజర్‌న్యూస్:** సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో అనకాపల్లి జిల్లాకు చెందిన రెవెన్యూ అసోసియేషన్ వారి 20 24 రెవిన్యూ డైరీ ని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ రాజ్, డిఆర్ఓ బి. దయానిధి ఎస్ డి సి కే.రమామణి, తాసిల్దార్లు ఎంవి రత్నం, కే.తిరుమల బాబు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు శ్రీనివాసరావు, నరసింహమూర్తి, చంద్రశేఖర్ డిటిలు మురళి, శ్రీరామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట సమయానికే శ్రీరామ పూజలు నిర్వహించిన మేయర్ దంపతులు

**విశాఖపట్నం, జనవరి22, మేజర్‌న్యూస్:** జగమంతా శ్రీరామ నామముతో శ్రీ బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట అపురూపమైన ఘట్టంతో సోమవారం అయోధ్యలో రంగరంగ వైభంగా కనుల విందుగా జరిగినదని, ఇది ప్రపంచ చరిత్రలో ప్రతి ఒక్కరికి గుర్తుండే శుభదినమని, బాల రాముని ప్రతిష్ట సమయానికే ఆ సీతాసమేత శ్రీరామ చంద్ర మూర్తికి స్వయంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినదని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు ఆనందాన్ని వ్యక్తం చేసారు. సోమవారం మేయర్ దంపతులు ఉత్తర ప్రదేశ్ అయోధ్యలో శ్రీ బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా విశాఖ నగరంలోని జగదాంబ జంక్షన్ కు సమీపాన అంబికా బాగ్ లో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరాములు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ భారతదేశమే కాకుండా ప్రపంచమంతా నేడు అపురూపమైన ఘట్టం జరుపుకుంటుందని, అయోధ్య రాముడు మరల అయోధ్యలో కొలువయ్యాడని, ఇది ప్రపంచంలోనే ఒక చారిత్రాత్మకమైన ఘట్టమన్నారు. విశాఖ నగరంమంతా శ్రీరామ నామ జపంతో, ఊరూవాడ కోలాహలంతో ఆనంద డోలికలో మునిగివుందన్నారు. ఆ శ్రీరాముడు ధర్మ పరిపాలనను అందరూ ఆదర్శంగా తీసుకొని విశాఖ నగరం అభివృద్ధికి,



పరిపాలనకు సహకరించాలన్నారు. శ్రీరాముని చల్లని చూపుతో విశాఖ నగరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో కలకాలం జీవించాలని కోరుకుంటూ, ఆ శ్రీరాముని ఆశీస్సులు విశాఖ ప్రజలకు, నగర అభివృద్ధికి కలగాలని, ఈ చారిత్రాత్మిక రోజున ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినదని మేయర్ తెలిపారు.

## అమర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన యాదగిరి ఆపారావు



అనకాపల్లి, జనవరి 22, మేజర్ న్యూస్: మిందిలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ఐ టీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పుట్టినరోజు వేడుకల్లో మండలంలోని తగరంపూడి గ్రామ సర్పంచ్ యాదగిరి అప్పారావు, వైస్ ఎంపిపి, గ్రామ ఎంపీటీసీ అయితా రాము పాల్గొని అమర్నాథ్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆదివారం రాత్రి మింధిలోని మంత్రి అమర్నాథ్ పుట్టినరోజు వేడుకలకు హాజరయ్యారు. అనంతరం అమర్నాథ్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## తగరపువలస ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణం కై శ్రీకారం చుట్టిన అవంతి...



**తగరపువలస జనవరి 22మేజర్ న్యూస్..**భీమిలి నియోజకవర్గం - తగరపువలస - 22-1-2024 - సోమ వారం.తగరపువలస తో పాటు చుట్టుపక్కల ప్రాంత వాసుల ఎన్నో ఏళ్ళ కల అయిన తగరపువలస ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణం కై ఈరోజు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణం కై కేటాయించిన స్థలం ని సంబంధిత అధికారులు తో దర్శించి అదికారులు తో నిర్మాణం కోసం శంకుస్థాపన చేయుటకై కొలతలు వేయించడం జరిగింది. అనంతరం త్వరితగతిన ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణం పనులు చేపట్టాలని సంబంధిత అధికారులు కు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు - జీవియంసి వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ గాజువాక సెంటర్‌ను ప్రారంభించిన బ్రాండిక్స్‌అధినేత దొరైస్వామి



**విశాఖపట్నం, జనవరి22, మేజర్‌న్యూస్:** ఈ రోజు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి గాజువాక సెంటర్ను బ్రాండిక్స్ ఇండియా భాగస్వామి శ్రీ దొరైస్వామి లాంఛనంగా ప్రారంభించారు. ఈ హాస్పిటల్ లోని అత్యాధునిక సౌకర్యాలను మరియు సెంటర్లో ఏర్పాటు చేసిన ఓటి పరికరాలు ఆయన తిలకించారు. శ్రీ దొరైస్వామి ఏర్పాటు హాస్పిటల్ లో ఏర్పాటు సౌకర్యాల గురించి చాలా ముగ్ధులయ్యారు మరియు నివారించదగిన అంధత్వ నిర్మూలనలో సమాజానికి సేవ చేస్తున్నందుకు శంకర్ ఫౌండేషన్ నిర్వహణను అభినందించారు. నిరుపేదల కంటి సంరక్షణ అవసరాలలో శంకర్ ఫౌండేషన్తో బ్రాండిక్స్ సుదీర్ఘ అనుబంధాన్ని ఆయన గుర్తు చేశారు. శంకర్ ఫౌండేషన్ సమాజానికి మరిన్ని సేవలు అందించాలని, కంటి సంరక్షణ నిర్వహణలో జాతీయ ప్రమాణాలతో పోటీ పడాలని ఆకాంక్షించారు. డాక్టర్ ప్రకాష్, చీఫ్ జీఎం (మెడికల్), డాక్టర్ సారంగి, జీఎం (మెడికల్) వైజాగ్ స్టీల్ ప్లాంట్ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీలు శ్రీ ఆత్మకూరి కృష్ణ కుమార్, శ్రీ ఆత్మకూరి విజయ కుమార్, శ్రీ కె రాధాకృష్ణన్, %+వీ% (అడ్మిన్ %ు% ఆపరేషన్స్), డాక్టర్ నస్రిన్, డాక్టర్ శిరీష, డాక్టర్ మమత, డాక్టర్ సుబ్బారావు మరియు శంకర్ ఫౌండేషన్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. శ్రీ దొరైస్వామిని శ్రీ కృష్ణ కుమార్, శ్రీ విజయ కుమార్, శ్రీ రాధాకృష్ణన్, శ్రీ కె బంగార్ రాజు, డివై జిఎం (పిఆర్) ఈ సందర్భంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ వేణుగోపాల్, శ్రీ ఎస్కెఎల్ రావు, శ్రీ ఎన్ఎల్కె శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. గాజువాక సెంటర్ అత్యాధునిక సౌకర్యాలతో కంటి పరీక్షలు , శస్త్ర చికిత్సలు , కంటి అద్దముల షాప్ , ఫార్మసీ , ల్యాబ్ వంటి సౌకర్యములతో ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేయడమైనది

## ప్రస్తుత రాజకీయాలకు సమర్థుడు నారా లోకేష్

### హ్యాపీ బర్త్ డే లోకేష్.

### - బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి



**అనకాపల్లి, జనవరి 22, మేజర్ న్యూస్:** తెలుగు దేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగలం పాదయాత్ర సాగిందని ఎంతో ఓపికగా, ఎంతో సహనంతో యాత్రలో అందరినీ కలుసుకుంటూ, ప్రతి ఒక్కరిని పలకరించి విన్నపాలు తీసుకుంటూ సమస్యలు అర్థం చేసుకుంటూ సాగిందని అన్నారు. నేటి దిన పత్రిక సూర్య తో ఆయన సోమవారం మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నేను ఐదు రోజులు దగ్గరగా ఉండి పయనించానని అన్నారు. లోకేష్ మనో బలంతోనే యువగళం పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగిందని, ఆయన వెంట వందలాది మంది కార్యకర్తలు, నాయకులు నడిచే వారని, వారందరికీ భరోసా ఇస్తూ ముందుకు సాగారని అన్నారు. లోకేష్ కు నాయకత్వం లక్షణాలు మెరుగ్గా ఉన్నాయని, భవిష్యత్ రాజకీయాలకు ఆయన అవసరం ఎంతైనా ఉందని అన్నారు